RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 246 మంగళవారం, సెప్టెంబర్ 22, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.


9553111142

ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలో

స్పష్టతనిచ్చిన ప్రభుత్వం

రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన

శేరిలింగంపల్లి :నియోజకవర్గం పరిధిలోని రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మల్కంచెరువు వెనుక భాగంలో 2.85 ఎకరాల విస్తీర్ణంలో ఈ టవర్స్‌ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ఆయన ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందేవరకు ఈ పథకం దశలవారీగా నిరంతరాయంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లను నిర్మించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమాన్ని విస్మరించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. నగరానికి దూరంగా, నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో గత ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తే, తమ ప్రభుత్వం అత్యంత విలువైన ప్రాంతాల్లోనే పేదలకు గృహవసతి కల్పిస్తోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, కేవలం పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇళ్లను



కేటాయిస్తున్నామని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.విచారణలో అనర్హులుగా తేలిన ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే నిర్మాణం ప్రారంభించిన వారికి ప్రత్యేక అనుమతులు మంజూరు చేస్తామని, బేస్‌మెంట్ పూర్తి చేసిన ఇళ్లకు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. అయితే, ఇళ్లు మంజూరై ఉండి, ఇప్పటి వరకు నిర్మాణం ప్రారంభించని అనర్హుల కేటాయింపులను రద్దు చేస్తామని, ఆ స్థానంలో అర్హులైన ఇతరులకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

ప్రతి గ్రామపంచాయతీని

మోడల్‌గా తీర్చిదిద్దాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 21 :
ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయంలో మంత్రి సీతక్క (సోమవారం) ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది చేపట్టాల్సిన పనుల ప్రణాళికపై సమీక్షించారు. ఈ సమావేశానికి స్పెషల్ సీఎస్ దానకిషోర్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో తీవ్రత అందరికీ తెలుసునని.. ఈ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.రూ.50 లక్షల పనులు చేపట్టేలా ప్రణాళిక చేస్తున్నాం..అక్టోబర్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహించి యాక్షన్ ప్లాన్‌పై తీర్మానాలను ప్రవేశపెట్టాలని మంత్రి సీతక్క మార్గనిర్దేశం చేశారు. ఆయా గ్రామాల వారీగా అవసరాలు, నిధుల ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యం క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది పంచాయతీలకు వచ్చే అన్ని నిధులపై గ్రామసభల్లో చర్చించాలని ఆదేశించారు.



ఉపాధి హామీ కింద రూ.6,700 కోట్లను ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో సగటున రూ.50 లక్షల పనులు చేపట్టేలా ప్రణాళిక చేస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పనులు అడిగిన వారందరికీ కల్పించాలని సూచించారు.ఉపాధితో పాటు సామాజిక ఆస్తుల కల్పనపై దృష్టి సారించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జలసిరి కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రస్థాయి అధికారులకు జిల్లాల వారీగా మానిటరింగ్ బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. రెండు రోజుల పాటు జిల్లాల్లో అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. ఈ సమావేశాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో పర్యటించాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

కుప్పంలో సీఎం చంద్రబాబు సుడిగాలి పర్యటన..

వందల కోట్ల పనులకు శ్రీకారం



కుప్పం:తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు, నియోజకవర్గాన్ని 'స్వర్ణ కుప్పం'గా తీర్చి దిద్దే దిశగా వందల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఒకే రోజు పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవా లతో ఆయన పర్యటన బిజీబిజీగా సాగింది. పర్యటనలో భాగంగా రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్డీఓ, ఏఎస్పీ కార్యాలయాల భవనాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కుప్పం మున్సిపాలిటీలో రూ.38 కోట్ల విలువైన వివిధ ప్రభుత్వ పనులకు భూమిపూజ నిర్వహించారు. రూ.3.30 కోట్లతో పూర్తిచేసిన సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌ను, మెటీరియల్ రికవరీ కేంద్రాన్ని ప్రారంభించారు. మల్లనూరులో 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.2.70 కోట్లతో చేపట్టనున్న జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. దీంతోపాటు వ్యవసాయ ఫీడర్ల కోసం ఉద్దేశించిన 15 మెగావాట్ల పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టులను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ప్రకృతి సేద్యమే శ్రీరామరక్ష.. రైతులకు సీఎం పిలుపుఅనంతరం 'స్వర్ణ కుప్పం' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న చంద్రబాబు, పలువురు లబ్ధిదారులతో నేరుగా సంభాషించారు. హంద్రీనీవా కాలువ ద్వారా లబ్ధి పొందిన రైతుతో మాట్లాడుతూ.. వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని హితవు పలికారు. "వాతావరణ సమతుల్యం దెబ్బతినడం వల్లే ఎల్ నినో వంటి పరిస్థితులు ఏర్పడి వర్షాభావం నెలకొంది. దీనివల్ల కృష్ణా, గోదావరి నదులకు నీరు రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సేంద్రీయ ఎరువులు, బయోచార్ వంటి విధానాలతో భూసారాన్ని పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం. ప్రకృతి సేద్యం శ్రీరామరక్ష అనే విధానాన్ని పాటిద్దాం" అని రైతులకు పిలుపునిచ్చారు.

22ఎ భూముల వ్యవహారం..

తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు

ఢిల్లీ, సెప్టెంబర్ 21 : తెలంగాణలో నెలకొన్న 22ఏ భూముల వ్యవహారంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ధరణి నుంచి భూ భారతి పోర్టల్‌కు మార్పు సమయంలో లక్షలాది ప్రైవేట్ పట్టా భూములు, ఇళ్ల స్థలాలు నిషేధిత జాబితా (22ఏ) లో చేరినట్లు ఎన్‌హెచ్ఆర్సీకి ఫిర్యాదులు అందాయి. ఎలాంటి ముందస్తు నోటీసులు, గెజిట్ నోటిఫికేషన్ లేకుండానే ఆస్తులను నిలిపివేయడంపై అడ్వకేట్ కరుపోతుల రేవంత్ ఎన్‌హెచ్ఆర్సీలో ఫిర్యాదు చేశారు.ఆస్తుల విక్రయాలు, తనఖా లావాదేవీలు నిలిచిపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, మానసిక క్షోభను ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులో ఆరోపించారు. అధికారుల ఏకపక్ష నిర్ణయాలతో మధ్యవర్తులకు, అవినీతికి పెద్దపీట వేస్తున్నారంటూ ఫిర్యాదులో కరుపోతుల రేవంత్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాజ్యాంగ ఉల్లంఘనలపై అత్యవసర విచారణ జరిపి, నాలుగు వారాల్లోగా సమగ్ర నివేదికసమర్పించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఎన్‌హెచ్ఆర్సీ ఆదేశించింది.

హెల్త్ ఇన్నోవేషన్స్‌కు తెలంగాణను

ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతాం

- 50 మంది రోగులకు ఉచిత ప్రాటోకాల్..
- డయాబెటిస్, మెటబాలిక్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి అవసరం..

హైదరాబాద్, సెప్టెంబర్ 21 :
హెల్త్ ఇన్నోవేషన్స్‌కు తెలంగాణను ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. టెక్నాలజీతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. (సోమవారం) హైదరాబాద్‌లో 'హోమా జవీజు 2026' జాతీయ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా 'ది న్యూ పారాడైమ్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు.ప్రపంచంలోనే తొలి ఉచిత మెటబాలిక్ కాలిక్యులేటర్ యాప్ 'మెట్రిక్ ఎక్స్‌ప్లోరర్'ను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల నుంచి 50 మంది రోగులకు ఉచిత ప్రొటోకాల్ అందిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. 'ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్' కార్యక్రమానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, స్టార్టప్‌లను హెల్త్‌కేర్‌తో అనుసంధానం చేస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్‌లో సమగ్ర హెల్త్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకొచ్చారు.డయాబెటిస్, మెటబాలిక్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి అవసరమని మంత్రి తెలిపారు. లైఫ్‌స్టైల్ డేటా విశ్లేషణతో వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉందని వివరించారు. దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించాలని సూచించారు. హెల్త్‌కేర్ రంగంలో కొత్త ఆలోచనలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వైద్య నిపుణులు, పరిశోధకులు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.



దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై బుధవారం

సుప్రీంలో విచారణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌ను విచారిం చేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. పార్టీ ఫిరాయింపుల కేసులో తెలంగాణ హైకోర్టు తనపై విధించిన అనర్హత వేటును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై దానం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహ్తగి సుప్రీంకోర్టులో మెన్షన్ చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం బుధవారం(సెప్టెంబర్ 23) విచారణ జరపనుంది. తెలంగాణ హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని కోరుతూ దానం నాగేందర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఇటీవల దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా తెలంగాణ హైకోర్టు ప్రకటించిన విషయం తెలిసిందే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ నేపథ్యంలో దానంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకున్న హైకోర్టు.. దానంపై అనర్హత వేటు వేస్తూ తీర్పు ఇచ్చింది.



జూరాల ఆయకట్టు రైతాంగానికి

నీటిని విడుదల చేయాలి



మహబూబ్ నగర్, సెప్టెంబర్ 21:
కాంగ్రెస్ ప్రభుత్వంపై మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జూరాల ఆయకట్టు రైతాంగానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. (సోమవారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ప్రస్తుతం రైతాంగం నీటి కోసం అల్లాడుతుంటే.. ఎండాకాలం బూచి చూపడం సమంజసం కాదని మండిపడ్డారు. జూరాలలో ఇప్పటికీ నీరు సమృద్ధి గానే ఉందని తెలిపారు. ఎండా కాలానికి ఇక్కట్లు వస్తే.. ఎగువన కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని.. అప్పుడు నీటిని విడుదల చేయించుకోవచ్చని సలహా ఇచ్చారు. ప్రస్తుతం కృష్ణా నదికి ఇంకా వరద వచ్చే అవకాశం కూడా ఉందన్నారు. రైతులు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రైతుల ఆందోళనకు అండగా నిలుస్తామని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు.జూరాల ప్రాజెక్ట్ కింద కాలువలకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూరాల డ్యాం గద్వాల-ఆత్మకూరు రహదారిపై, కర్నూల్-గద్వాల రహదారిపై, కలెక్టరేట్ ముందు రైతులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. రైతుల ఆందోళనకు బీజేపీ నేతలు మద్దతు తెలియజేశారు. అంతేకాకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎంపీ డీకే అరుణ ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. జూరాల ఆయకట్టు రైతాంగానికి సాగునీటిని విడుదల చేయాలని.. సాగు చేసిన పంటలను కాపాడాలని వినతి చేశారు.

కేసీఆర్ చారిత్రక నిర్లక్ష్యంతోనే

నీటి ఎద్దడి:



హైదరాబాద్:జూరాల వద్ద రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్ల 5.50 లక్షల ఎకరాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదనగత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ పాలమూరు జిల్లాలో రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. గట్టు వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్ కడతానని చెప్పిన కేసీఆర్ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్లే ఈనాడు 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

బి.యస్.ఆర్. ఆధ్వర్యంలో అన్నదానం



● యువతతో కలిసి వినాయక వేడుకల్లో సందడి

కుల్కచర్ల, సెప్టెంబర్ 22 (తెలంగాణ డైలీ న్యూస్) : కుల్కచర్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. గ్రామంలోని వినాయక మండపం వద్ద ప్రముఖ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి (బి.యస్.ఆర్.) ఆధ్వర్యంలో మహా అన్నదానం ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి గ్రామంలోని అన్ని వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వరుని దర్శించుకున్నారు. ప్రతి మండలం వద్ద యువకులు బాజా బజంత్రీలతో, కోలాహలంతో ఘన స్వాగతం పలికారు. యువతతో కలిసి శ్రీనివాస్ రెడ్డి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని సంబరాల్లో ప్రత్యేక సందడి చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వినాయకుడి దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లి, నిత్యం సిరులతో కళకళలాడాలని మనసారా ఆకాంక్షించారు.

ఈ వేడుకలు భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందించాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పరిగి మండల సర్పంచుల సంఘం

అధ్యక్షుడిగా మాణిక్యం ఎన్నిక

● బల ప్రదర్శనలోనూ మాణిక్యం, కే సర్పంచుల మద్దతు..
● తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండించిన సర్పంచులు
● సర్పంచుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా..
● పరిగి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు పాన్నేమోని మాణిక్యం

పరిగి, సెప్టెంబర్ 22 (తెలంగాణ డైలీ న్యూస్) : ?తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో సర్పంచుల సంఘం అధ్యక్ష ఎన్నికల అంశం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆదేశాల మేరకు మే 11న పరిగి మండల సర్పంచులు 17 మంది వారి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మిట్ట కోడూరు గ్రామ సర్పంచ్ పాన్నేమోని మాణిక్యం, ను ఎన్నుకోవడం జరిగింది. ఇదిలా ఉండగా జూలై 24న కాంగ్రెస్ సర్పంచులతో కలిసి పరిగి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకున్నారని జాఫర్ పల్లి సర్పంచ్ మహేష్ కుమార్, చెప్పుకోవడంతో దీన్ని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే మరోసారి పరిగి పట్టణంలో సర్పంచులతో ముఖ్య సమావేశం నిర్వహించి వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు ఆధ్వర్యంలో పరిగి మండల సర్పంచుల సమక్షంలో బల ప్రదర్శన నిర్వహించి పరిగి మండల సర్పంచులు, 1,?బార్కత్ పల్లి – పోలెపల్లి బ్రహ్మరాంబ, 2, ?బసిరెడ్డిపల్లి – మోగిలిగిద్ద మంజుల, 3, చిట్యాల్ – అచింతగళ్ల రాజు, 4, లక్ష్మీదేవిపల్లి – గౌరారం హన్మయ్య, 5, మాదారం బోయిని రాములు, 6, మల్కాపూర్ తండా – వడ్త్య గోపాల్, 7, మిట్టకోడూరు – పొనేమోని మాణిక్యం,8, నారాయణపూర్ – ముత్యాల సత్యనారాయణ, 9, రాఘవాపూర్ – ఏర్పూల శ్రావంతి, 10, రంగంపల్లి – కేస్టమోని అశోక్, 11, రంగాపూర్ – కరణం మందాకిని, 12, రాపోల్ – ఎర్రవండ్ల హేమలత, 13, సయ్యద్ పల్లి – పల్లె మోని మంజుల,14, రూప్ ఖాన్ పేట్ – అంజిలమ్మ, 15, ఖుదా వందు పూర్ – మోడే యాదయ్య, 16 తొండపల్లి – గుర్రంపల్లి కృష్ణయ్య, 17, రావులపల్లి – గంధం మంజుల, లు 17 మంది సర్పంచుల సంపూర్ణ మద్దతు తెలిపి మళ్లీ మాణిక్యం, నే మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆదేశాల మేరకు పరిగి మండల సర్పంచులు 17 మంది మద్దతుతో మే 11న అధికారికంగా పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని మాణిక్యం స్పష్టం చేశారు. అయితే, ఇందుకు విరుద్ధంగా జాఫర్ పల్లి సర్పంచ్ తాను కూడా మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిని అంటూ ప్రజల్లో, సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం అత్యంత సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ?గణాంకాల పరంగా చూస్తే ఆ వ్యక్తి చేస్తున్న వాదనలో ఏమాత్రం పస లేదని మాణిక్యం ఎత్తిచూపారు. ఆ వ్యక్తి వెంట కనీసం 15 మంది సర్పంచులు కూడా లేరని, వాస్తవాలను వక్రీకరించి మాట్లాడటం ఆయనకే చెల్లిందని విమర్శించారు. కొద్ది రోజుల క్రితం రూప్ సింగ్ తండా సర్పంచ్ రమణి బాయి దురదృష్టవశాత్తు మరణించడం జరిగిందని గుర్తుచేశారు. ఈ లెక్కన కాంగ్రెస్కు మిగిలిన సర్పంచుల సంఖ్య 14 మాత్రమే ఉంటుందని, కేవలం 14 మందితో అసలు మండల సర్పంచుల సంఘం ఎన్నికను ఏ విధంగా నిర్వహించడం సాధ్యమవుతుందని మాణిక్యం సూటిగా ప్రశ్నించారు. ?ఒకవేళ ఆయన ఆశపడినట్లుగా ఉంటే, కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన కొద్దిమంది సర్పంచుల మద్దతుతో ఆయన 'కాంగ్రెస్ సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా' మాత్రమే చెలామణి కావడానికి అవకాశం ఉండొచ్చని, అంతేకూడా అందరికీ ప్రాతినిధ్యం వహించే మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా కాదని మాణిక్యం ఎద్దేవా చేశారు.



?సర్పంచులుగా ఎన్నికైన వెంటనే తామంతా కలిసి రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా అందరి సమ్మతితో తనను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అలాంటిది ఈ మధ్యకాలంలో మరో వ్యక్తి తెరపైకి వచ్చి తాను కూడా మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడినేనని చెప్పుకోవడం కేవలం హాస్యాస్పదంగానే కాక, ప్రజలను, సర్పంచులను తప్పుదారి పట్టించే ప్రయత్నంగా ఉందని మాణిక్యం తీవ్రస్థాని ధ్వజమెత్తారు. నిబద్ధతతో పనిచేస్తున్న తమపై ఇటువంటి నిరాధారమైన ప్రచారాలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

మాణిక్యంకే నా సంపూర్ణ మద్దతు.. - రావులపల్లి సర్పంచ్ మంజుల,

ఈ సందర్భంగా రావులపల్లి సర్పంచ్ మంజుల మాట్లాడుతూ.. పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మాణిక్యానికి తాను పార్టీలకతీతంగా తన పూర్తి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం, సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం మాణిక్యం నాయకత్వంలో అందరం ఐకమత్యంగా ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. సర్పంచుల హక్కులను పరిరక్షించడంలో మాణిక్యం ఎప్పుడూ ముందుంటారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా సర్పంచులందరి సంక్షేమం కోసం పాటుపడుతున్న మాణిక్యాన్ని అందరూ ఎన్నుకోవడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులోనూ మండలంలోని ప్రతి సర్పంచ్కు అండగా నిలవాలని ఆమె మాణిక్యాన్ని కోరారు. సర్పంచుల సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఆయన నాయకత్వ పటిమ ఉపయోగప డుతుందని పేర్కొన్నారు. మండలంలో ఏ సమస్య వచ్చినా అందరం కలసికట్టుగా పరిష్కరించు కుందామని ఆమె పిలుపునిచ్చారు. మాణిక్యం అధ్యక్షతన పరిగి మండల సర్పంచుల సంఘం మరింత విజయవంతంగా ముందుకు వెళ్లాలని ఆమె మనసారా ఆకాంక్షించారు.

సర్పంచుల సంఘానికి మాణిక్యం ఎంతో కృషి - రంగంపల్లి సర్పంచ్ అశోక్

ఈ సందర్భంగా రంగంపల్లి బీజెపి సర్పంచ్ అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మాణిక్యం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సర్పంచుల సంక్షేమం కోసం అంకితభావంతో ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన సర్పంచ్కు ఎలాంటి సమస్య వచ్చినా మాణిక్యం ముందుండి పరిష్కరిస్తూ భరోసా ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పరంగా సర్పంచ్లకు రావలసిన హక్కుల ను, నిధులను సాధించడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటున్నారని వెల్లడించారు. సర్పంచ్ల మధ్య ఎలాంటి విభేదాలు రాకుండా అందరినీ ఒకతాటిపై నడిపిస్తూ ఐక్యతను కాపాడుతున్నారని ప్రశంసించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించడంలో మాణిక్యం ఎంతో సహాయం చేస్తున్నారని చెప్పారు. ఆర్థికంగా, మానసికంగా సర్పంచ్లకు అండగా నిలుస్తూ వారి వెంటే ఉంటున్నారని అశోక్ ముదిరాజ్ తెలిపారు. కష్టకాలంలో సర్పంచ్లకు ధైర్యం చెబుతూ ముందుకు నడిపిస్తున్న నాయకుడు మాణిక్యం అని ఆయన కొనియాడారు. మండల సర్పంచ్ల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని వెల్లడించారు. భవిష్యత్తులోనూ సర్పంచుల అభ్యున్నతి కోసం మాణిక్యం ఇదే విధంగా కృషి చేస్తారనే పూర్తి నమ్మకం ఉందని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పరిగి మండల సర్పంచ్ల సంఘం మరింత బలపడి ముందుకు సాగుతుందని అశోక్ ముదిరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

వరంగల్ ఎయిర్పోర్టుకు

సమ్మక్క-సారలమ్మ పేరు పెట్టాలి

●ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్



పరిగి, సెప్టెంబర్ 22 (తెలంగాణ డైలీ న్యూస్) : వరంగల్ విమానాశ్రయానికి తెలంగాణ జాతి ఆరాధ్య దైవాలు, వీరనారీమణులు అయిన "సమ్మక్క – సారలమ్మ" పేరు పెట్టాలని ధర్మ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్, ప్రభుత్వాన్ని బలంగా కోరారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. వరంగల్ ఎయిర్పోర్టుకు పేరు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిన నేపథ్యంలో, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేసిన ప్రతిపాదనకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. తెలంగాణలో 90 శాతం ఉన్న బహుజనుల ఆరాధ్య దైవాలు సమ్మక్క-సారలమ్మలు. ఆసియాలోనే అతిపెద్ద జాతరగా నిలిచిన ఈ గిరిజన వనదేవతల పేరును వరంగల్ విమానాశ్రయానికి పెట్టడమే అత్యంత సముచితం. ప్రచారంలో ఉన్న కాకతీయ లేదా రుద్రమదేవి పేర్లు కేవలం అగ్రకులాల నామస్మరణను మాత్రమే గుర్తుకు తెస్తాయి. ఒకవేళ బహుజనుల ఆకాంక్షలను విస్మరించి వేరే పేర్లను ఖరారు చేస్తే, ఈ ప్రభుత్వం అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా పనిచేస్తుందనే సంకేతాలు వెళ్తాయని ఆయన స్పష్టం చేశారు. బహుజనుల మనోభావాలను, ఆకాంక్షలను గౌరవించి, సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి వరంగల్ ఎయిర్పోర్టుకు "సమ్మక్క-సారలమ్మ" పేరు ఖరారు చేస్తూ సానుకూల నిర్ణయం తీసుకోవాలని రవీందర్ మహారాజ్ గారు డిమాండ్ చేశారు.

బొంరెస్ పేట్ లో ఘనంగా

వినాయక చవితి వేడుకలు



● ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి

?బొంరెస్ పేట్, సెప్టెంబర్ 22 (తెలంగాణ డైలీ న్యూస్ మండలంలోని బోట్లవాని తండా మరియు మూడుమమ్మిల తండా గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కొడంగల్ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా పాల్గొని విఘ్నేశ్వరునికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నారు.

ఈ పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోట్ల యాదగిరి, బోట్ల వాని తండా సర్పంచ్ బాలు నాయక్, ఉప సర్పంచ్ రవి నాయక్, తండా బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నెహ్రూ నాయక్, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ?ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోట్ల మైపాల్, మాజీ ఎంపీటీసీ తిరుపత్తయ్య, మాజీ సర్పంచ్ బద్య నాయక్, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు బాలుడు మృతి



గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా లో సోమవారం సాయంత్రం పిడుగు పడి 16 ఏళ్ల బాలుడు మృతి చెందాడు. కేటీ దొడ్డి మండలం యర్సన్దొడ్డి గ్రామానికి చెందిన కుర్వ వెంకటేష్ కుమారుడు మల్లేష్ (16) పొలం నుంచి ఇంటికి వస్తుండగా వర్షం కురిసింది. దీంతో కృష్ణస్వామి దేవాలయం సమీపంలోని చెట్టు కిందకు వెళ్లి నిల్చున్నాడు. అదే సమయంలో చెట్టుపై పిడుగు పడటంతో మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

జిల్లాలో దారుణంగా మారిన రెవెన్యూ సేవలు

● భూభారతి ఆపరేటర్ల తొలగింపుతో అస్తవ్యస్తం..
● ఆపరేటర్ల కొరత రిజిస్ట్రేషన్లలో పారపాట్లు,
● తహసిల్దార్ కార్యాలయాల ఎదుట ప్రజల పడిగాపులు
● ఉన్నతాధికారుల స్పందించి తగిన చర్యలు చేపట్టాలి..
● జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు

వికారాబాద్, సెప్టెంబర్ 22 (తెలంగాణ డైలీ న్యూస్) : రెవెన్యూ శాఖలో చేపడుతున్న వివిధ రకాల మార్పులు, చేర్పులు క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజలకు, రైతులకు తీవ్ర ఇబ్బందులను తెచ్చిపెడుతున్నాయి. ముఖ్యంగా కాంట్రాక్ట్ బేసిక్ కింద సేవలందిస్తున్న భూభారతి ఆపరేటర్లను అకస్మాత్తుగా తొలగించడం వల్ల తహసిల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లతో పాటు వివిధ పనులు సైతం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని వికారాబాద్ జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు, పరిగి మండలం మాదారం గ్రామ సర్పంచ్ బోయిని రాములు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోయిని రాములు మాట్లా డుతూ.. భూభారతి ఆపరేటర్ల తొలగింపు ప్రభావం నేరుగా తహసిల్దార్ కార్యాలయాల్లోని ప్రధాన సేవలపై పడింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియతో పాటు మ్యుటేషన్లు, ధరణి సేవలు మరియు ఇతర భూసంబంధిత పనులన్నీ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఇదివరకు అనుభవంతో పనిచేస్తున్న భూభారతి ఆపరేటర్లను తొలగించడం వల్ల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో అక్కడక్కడ పొరపాట్లు కూడా జరుగుతున్నాయని రాములు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చిన్న చిన్న పొరపాట్లు భవిష్యత్తులో రైతులు, భూయజమా నులకు పెద్ద సమస్యలుగా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.



ఎస్ఐఆర్ ప్రక్రియ భారంతో కుంటుపడుతున్న యంత్రాంగం..

వీటితో పాటు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పూర్తి బాధ్యతను రెవెన్యూ అధికారులపై మోపడం మరో పెద్ద సమస్యగా మారింది. అధికారులు ఆ పనులు చేయడంలో పూర్తిగా బిజీగా ఉండటం వల్ల, కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెవెన్యూ సిబ్బంది మరియు అధికారులు అంతా ఎస్ఆర్ కార్యక్రమంలో నిమగ్నం కావడం వల్ల, కార్యాలయాలకు వచ్చే సామాన్య ప్రజలకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. గంటల తరబడి కార్యాలయాల ఎదుట ప్రజల ఎదురు చూపులు కార్యాలయానికి వివిధ పనులకు వచ్చే ప్రజలకు అధికారులు అందు బాటులో ఉండటం లేదని రాములు తెలిపారు.

కార్యాలయానికి వెళ్లిన ప్రజలను చూసి సిబ్బంది "మేమేం చేయాలి అధికారులు ఉంటేనే పనులు అవుతాయి" అని చెప్పి పంపిస్తున్న పరిస్థితి నెలకొందన్నారు.

అధికారులు వచ్చేవరకు ఎదురుచూపులు తప్పడం లేదు..

దీంతో అధికారులు తిరిగి వచ్చేంతవరకు లేదా కార్యాలయం దగ్గర ఎప్పుడు వస్తారో తెలియక గంటల తరబడి ఎదురు చూడవలసిన దుస్థితి ప్రజలకు దాపురించిం దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ?నిత్యం దూరం ప్రాంతాల నుండి పనుల కోసం వచ్చే వృద్ధులు, మహిళలు, రైతులు అధికారుల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోందని రాములు తెలిపారు.

జిల్లా అధికారులకు రాములు విజ్ఞప్తి..

ఈ సమస్యలన్నింటిపైన జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే ప్రత్యేక దృష్టి సారించాలని బోయిని రాములు కోరారు. తహసిల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు ఇతర పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సత్వరమే పూర్తయ్యే విధంగా తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తొలగించిన ఆపరేటర్ల స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా చూడాలని సర్పంచుల సంఘం తరఫున ఆయన విజ్ఞప్తి చేశారు.

గణేష్ నిమజ్జనంలో డీజే లకు అనుమతి లేదు - ఎస్పీ డి. జానకి

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 22 (తెలంగాణ డైలీ న్యూస్): గణేష్ నిమజ్జనం సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగానికి ఎలాంటి అనుమతి లేదని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధిక శబ్దం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని, నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని ఆమె కోరారు. ఊరేగింపుల్లో పోలీసు శాఖ సూచించిన మార్గాలు, సమయాలను తప్పనిసరిగా పాటిం చాలని, విద్యుత్ వైర్లు, ట్రాఫిక్, అత్యవసర వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్న వారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.



అనుమతి లేని డీజేలు లేదా అధిక శబ్దాన్ని కలిగించే సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయడంపై సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని, నిర్వాహకులు, డీజే ఆపరేటర్లపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలో ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగే లా తగిన భద్రతా చర్యలు చేపట్టామని, నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

భూములే టార్గెట్ గా
రేవంత్ రాజకీయం

- కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలి..
- కెసిఆర్ ఆస్తుల పైన విచారణ జరుపుతున్నారు సరే..
- గత ముప్పై ఏళ్ల ప్రజాప్రతినిధుల ఆస్తులపై విచారణ జరిపించాలి
- బీజేపీ నేత ముకుంద నాగేశ్వర్ తీవ్ర ఆరోపణలు



పరిగి, సెప్టెంబర్ 22 (తెలంగాణ డైలీ న్యూస్) : శాసనసభ సమావేశాలలో ప్రజా సమస్యలను గాలికొదిలి, కేవలం భూముల చుట్టూనే చర్చలు నడపడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షపాత వైఖరికి, చేతకానితనానికి నిదర్శనం. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తి గా విఫలమైన ముఖ్యమంత్రి, కేవలం రాజకీయ లబ్ధి కోసం అసెంబ్లీని వాడుకుంటున్నారని తెలంగాణ ఉద్యమకారులు భారతీయ జనతా పార్టీ నాయకులు ముకుంద నాగేశ్వర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ముక్కుంద నాగేశ్వర్ మాట్లాడుతూ..ధరణిలోని అక్రమాలను వెలికితీసి పేదలకు న్యాయం చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి, గతంలో కాస్తు కాలం తొలగించడం ద్వారా దశాబ్దాలుగా సాగులో ఉన్న రైతన్నలకు తీవ్ర అన్యాయం చేశారు. కేవలం గత ప్రభుత్వ పెద్దలైన కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ ఆస్తులు, సర్వే వివరాలపై మాత్రమే దృష్టి పెట్టడం ముఖ్యమంత్రి కక్షసాధింపు రాజకీయాలకు నిదర్శనం. కేవలం వారిపైనే కాకుండా, గత ముప్పై సంవత్సరాలుగా శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, మంత్రులుగా పనిచేసి ఎన్నికల అఫిడవిట్లలో చూపిన ఆస్తులకు, ప్రస్తుతం వారి పేర్లపై ఉన్న ఆస్తులకు పొంతన ఉందో లేదో సమగ్ర విచారణ జరిపించాలి. అక్రమాలకు పాల్పడిన నాయకులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు.నిషేధిత భూముల జాబితా ఇరవై రెండు (ఎ) లో చేర్చిన ప్రైవేట్ ఆస్తులను తొలగిస్తామనడం శుభపరిణామమే. కానీ, పరిగి నియోజకవర్గంలోని వేణుగోపాలస్వామి, సంజీవ స్వామి ఆలయ భూములు అన్యాక్రాంతమై, ప్రైవేట్ వ్యక్తుల పేర్లపైకి మార్చబడ్డాయి. వెంటనే అధికారులు వీటిపై సర్వే నిర్వహించి, దేవాలయ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. పరిగిలోని కొత్తచెరువు పూర్తి నీటి నిల్వ మట్టం (ఎఫ్.టి.ఎల్) పరిధిలో లేఅవుట్ ఇచ్చిన సర్పంచ్‌పై చర్యలు తీసుకోవడం మంచిదే. అయితే, అందులో ప్లాట్లు కొనుగోలు చేసి ఇల్లు కట్టుకోలేక, అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్న పేదలను ప్రభుత్వం ఆదుకోవాలి. ఎల్బీనగర్ అసైన్‌మెంట్ భూముల్లో ఇల్లు కట్టుకున్న పేదలకు జీవో నెం. 118 తెచ్చి న్యాయం చేసినట్టే, ఇక్కడ కూడా బాధితులకు ప్రత్యామ్నాయంగా భూములు కేటాయించి న్యాయం చేయాలని నాగేశ్వర్ కోరారు.మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ భూముల చుట్టూ తిరుగుతున్న అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, వెంటనే పరిగి నియోజక వర్గంలోని కబ్జాకు గురైన దేవాలయ భూములను, పూర్తి నీటి నిల్వ మట్టం పరిధిలోని కొత్తచెరువు భూములను కూడా పరిశీలించి బాధితులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నమని ముకుంద నాగేశ్వర్

పరిగిలో భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం



- వేలం పాటలో ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు
- రూ. 50,100/- లకు లడ్డును సొంతం చేసుకున్న ఆద్విక


పరిగి, సెప్టెంబర్ 22 (తెలంగాణ డైలీ న్యూస్) : వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని బహార్ పేట్ మైసమ్మ టెంపుల్ ప్రాంతంలో గణనాథుని నిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్వామివారి లడ్డు వేలం పాట స్థానిక భక్తుల మధ్య తీవ్ర ఆసక్తిని, ఉత్కంఠను రేకెత్తించింది. పట్టణానికి చెందిన కాలానికి చెందిన ఆద్విక అనే చిన్నారి ఈ వేలం పాటలో ఎంతో ఉత్సాహంగా, భక్తిభావంతో పాల్గొన్నారు. పోటీలో హోరాహోరీగా సాగిన వేలంలో ఎట్టకేలకు రూ. 50,100/- లకు లడ్డును దక్కించుకుని అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆద్విక కుటుంబ సభ్యులు మాట్లాడుతూ..

తమ ఆనందాన్ని పంచు కున్నారు. “మా కాలనీలో వినాయకుడు ఏడు రోజులు పూజలు అందుకున్న పవిత్రమైన లడ్డును మా పాప దక్కించుకోవడం మా కుటుంబానికి ఎంతో అదృష్టంగా భావిస్తున్నాం. అమ్మవారి, స్వామివారి కృపతో మా ఇంట సిరులు కురుస్తాయని, భగవంతుని ఆశీస్సులు మా కుటుంబంపై ఎప్పుడూ ఉంటాయని విశ్వసిస్తున్నాము” అని సంతోషం గా తెలిపారు. వేలం పాటలో లడ్డును దక్కిం చుకున్న ఆద్వికను, ఆమె కుటుంబాన్ని స్థానిక భక్తులు, కాలనీవాసులు ఘనంగా అభినంది ంచారు. నిమజ్జన వేడుకలు ఘనంగా ముగియడంతో పరిగి పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ వేడుకల్లో యువత చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అల్జీమర్స్ వ్యాధి వంశ పారంపర్యంగా వస్తుందా
ప్రమాదం ఎంత వరకు ఉంటుంది

అల్జీమర్స్ వ్యాధి కుటుంబంలో ఎవరికైనా ఉంటే, తమకూ అదే వ్యాధి వస్తుందేమోనన్న ఆందోళన చాలామందిలో ఉంటుంది. అయితే కుటుంబ చరిత్ర ఉన్నంత మాత్రాన అల్జీమర్స్ తప్పనిసరిగా వస్తుందని చెప్పలేం. తల్లిదండ్రులు, తోబుట్టువులు లేదా దగ్గరి బంధువుల్లో ఎవరికైనా ఈ వ్యాధి ఉంటే ప్రమాదం కొంత పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. కానీ వ్యాధి వచ్చే అవకాశాన్ని జన్యువులు మాత్రమే నిర్ణయించవు. వయసు, జీవనశైలి, గుండె ఆరోగ్యం, ఇతర ఆరోగ్య పరిస్థితులు, పర్యావరణ ప్రభావాలు కూడా అల్జీమర్స్ ప్రమాదంలో కీలకపాత్ర పోషిస్తాయి.ఆలస్యంగా వచ్చే అల్జీమర్స్‌తో సంబంధం ఉన్న ముఖ్యమైన జన్యుపరమైన అంశాల్లో ఏపీఓఈ–ఈ4 జన్యు వైవిధ్యం ఒకటి. ఈ జన్యు వైవిధ్యానికి ఒక ప్రతిని కలిగి ఉన్నవారిలో అల్జీమర్స్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. రెండు ప్రతులు ఉన్నప్పుడు ఆ ప్రమాదం మరింత పెరుగుతుంది. అయితే ఏపీఓఈ–ఈ4 ఉండడం వ్యాధి నిర్ధారణకు సమానం కాదు. ఈ జన్యు వైవిధ్యం ఉన్నప్పటికీ చాలామందికి అల్జీమర్స్ రాదు. అదే సమయంలో అల్జీమర్స్ ఉన్న ప్రతి ఒక్కరిలోనూ ఈ జన్యు వైవిధ్యం ఉండాల్సిన అవసరం లేదు. అరుదుగా కనిపించే కుటుంబపరమైన అల్జీమర్స్‌లో ఏపీపీ, పీఎస్ఈఎన్1, పీఎస్ఈఎన్2 వంటి జన్యువుల్లో వచ్చే వారసత్వ మార్పులు బలమైన ప్రభావాన్ని చూపుతాయి. ముఖ్యంగా 65 ఏళ్లలోపు వయసులోనే కుటుంబంలో పలువురికి వ్యాధి కనిపిస్తే ప్రత్యేక వైద్య పరిశీలన అవసరమవుతుంది.



జన్యుపరమైన ప్రమాదం అంటే..

జన్యుపరమైన ప్రమాదం అంటే వ్యాధి కచ్చితంగా వస్తుందనే అర్థం కాదు. సాధారణంగా ఆలస్యంగా వచ్చే అల్జీమర్స్‌ను ఎవరికి తప్పకుండా వస్తుందో జన్యు పరీక్ష ద్వారా నిర్ధారించలేరు. ముఖ్యంగా ఏపీఓఈ స్థితిని తెలుసుకునే పరీక్షను ప్రతి ఒక్కరికీ సాధారణ పరీక్షగా చేయించుకోవాల్సిన అవసరం లేదు. పరీక్ష ఫలితాలను కుటుంబ చరిత్ర, వయసు, ఆరోగ్య పరిస్థితులు, ఇతర ప్రమాద కారకాలతో కలిపి అర్థం చేసుకోవాలి. జన్యు పరీక్ష చేయించుకోవాలనుకునేవారు దాని ప్రయోజనాలు, పరిమితులు, మానసిక ప్రభావాల గురించి నిపుణులతో చర్చించడం అవసరం.

వయస్సు అత్యంత ముఖ్యం..

అల్జీమర్స్‌కు వయస్సు అత్యంత ముఖ్యమైన ప్రమాద కారకంగా కొనసాగుతోంది. వయసు పెరిగే కొద్దీ వ్యాధి వచ్చే అవకాశం పెరుగుతుంది. అయితే వృద్ధాప్యం అంటే అల్జీమర్స్ తప్పనిసరిగా వస్తుందని కాదు. రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను నియంత్రించడం, శారీరకంగా చురుకుగా ఉండడం, సామాజికంగా, మానసికంగా చురుకుగా ఉండడం, ధూమపానానికి దూరంగా ఉండడం, తగినంత నిద్రపోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం వంటి చర్యలు మెదడు ఆరోగ్యానికి తోడ్పడతాయి. కుటుంబంలో అల్జీమర్స్ చరిత్ర బలంగా ఉన్నవారు లేదా చిన్న వయసులోనే పలువురికి ఈ వ్యాధి వచ్చిన సందర్భాలు ఉన్నవారు నిపుణులను సంప్రదించి తమ వ్యక్తిగత ప్రమాదాన్ని అంచనా వేసుకోవాలి.

కుటుంబ చరిత్ర ప్రమాదాన్ని పెంచవచ్చు కానీ భవిష్యత్తును నిర్ణయించదని నిపుణులు చెబుతున్నారు.

ముదిరాజ్ సంఘం భవనం
పునరుద్ధరణ పనులు ప్రారంభం



పరిగి, సెప్టెంబర్ 22 (తెలంగాణ డైలీ న్యూస్) :పరిగి మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో ముదిరాజ్ సంఘం భవన రెన్యూవేషన్ పనులు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సంఘం భవన ఫ్లోరింగ్ దెబ్బతినడంతో, దానిని పూర్తిగా పునరుద్ధరించే పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని కుల సంఘాల భవనాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ తరపున ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని తెలిపారు. ముదిరాజ్ సంఘ సభ్యుల అభ్యర్థన మేరకు పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దోమ శ్రీనివాస్, వంశీ, శ్రీధర్, రాములు, పవన్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ నాయకుల
అక్రమ అరెస్టు అత్యంత దుర్మార్గం కేటీఆర్



మహబూబ్ నగర్ : జూరాల ఆయకట్టుకు సాగునీరిచ్చి పంటలు కాపాడాలని రైతుల పక్షాన డిమాండ్ చేసిన ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (అన్నారు.మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సి.లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలను, బీఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా నిర్బంధించడం రేవంత్ రాక్షస మనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు. కళ్లముందే పంటలు ఎండిపోయి అల్లాడుతున్న అన్నదాతల గోసను ప్రభుత్వం తీర్చాల్సిందిపోయి , న్యాయమైన డిమాండ్ తో నిరసనకు సిద్ధమైన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ సర్కారు కుట్ర చేస్తోందని విమర్శించారు.సీఎంగా విఫలమైన రేవంత్ తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే, బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులని అన్నారు. జూరాల ప్రాజెక్టులో 9 టీఎంసీల నీటి లభ్యత ఉన్నా కూడా విడుదల చేయకుండా పనికిరాని కుంటిసాకులతో రేవంత్ సర్కారు పచ్చని పంటల ఉసురు తీస్తోందని పేర్కొన్నారు.

తమ పంటలను కాపాడుకునే ఏకైక తపనతో గుండెపగిలిన రైతులు జూరాల గేట్లు ఎత్తే ప్రయత్నం చేస్తే, వారిపై అక్రమ కేసులు బనాయించి ప్రభుత్వం అన్నదాతలను అన్నివిధాలా అరిగోస పెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.తాగునీటికి కేవలం రెండు టీఎంసీలు సరిపోతాయని తెలిసినా, 9 టీఎంసీలున్న జూరాల నుంచి చుక్క నీరు విడుదల చేయకుండా ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు రైతులను సంక్షోభంలోకి నెట్టడం క్షమించరాని పాపమని వెల్లడించారు. అక్రమంగా అరెస్టుచేసిన బీఆర్ఎస్ నేతలను ప్రభుత్వం విడుదల చేయడంతోపాటు జూరాల ఆయకట్టు రైతులకు వెంటనే రిలీజ్ చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి కాంగ్రెస్ సర్కారు కుప్పకూలడం ఖాయమని హెచ్చరించారు.

దీర్ఘకాలిక నొప్పులు ఉన్నవారు తేలికపాటి
వ్యాయామాలు అయినా చేయాలి ఎందుకంటే

దీర్ఘకాలిక నొప్పితో బాధపడేవారు కదలికలకు దూరంగా ఉండడం సహజం. నెలలు లేదా సంవత్సరాలుగా నొప్పి కొనసాగితే విశ్రాంతి తీసుకోవడమే మంచిదని అనిపిస్తుంది. అయితే శారీరక కదలికలు పూర్తిగా తగ్గిపోతే క్రమంగా కండరాల బలం తగ్గి శరీర సామర్థ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది. మెట్లు ఎక్కడం, సరుకుల సంచులు మోయడం, కుర్చీలో నుంచి లేవడం వంటి సాధారణ పనులు కూడా కష్టంగా మారుతాయి. ఇలా నొప్పి కారణంగా కదలికలు తగ్గడం, దాంతో కండరాలు బలహీనపడడం, బలహీనత వల్ల కదలికలు మరింత కష్టంగా మారడం వంటి చక్రం ఏర్పడుతుంది. అందుకే సరైన పద్ధతిలో చేసే బలవర్ధక వ్యాయామాలు కొంతమంది దీర్ఘకాలిక నొప్పి బాధితులకు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.



వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా..

వెన్ను నొప్పి, మోకాళ్ల కీళ్ల సమస్యలు లేదా ఇతర కండరాలు, ఎముకలు, కీళ్లకు సంబంధించిన దీర్ఘకాలిక నొప్పి ఉన్నవారికి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా రూపొందించిన వ్యాయామ కార్యక్రమం శారీరక సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కండరాల బలం పెరగడం వల్ల కీళ్లు, వెన్నెముకకు మెరుగైన మద్దతు లభించడంతోపాటు సమతుల్యత, కదలికలపై నమ్మకం కూడా పెరుగుతుంది. అయితే నొప్పి ఉన్న ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన వ్యాయామం సరిపోదు. మందులు నొప్పి నియంత్రణలో సహాయపడినా, ఎక్కువకాలం కదలికలు లేక పోవడం వల్ల వచ్చే కండరాల బలహీనతను అవి మాత్రమే పరిష్కరించలేవు.

వ్యాయామం తప్పుగా చేస్తే..

అయితే తప్పుగా చేసే బలవర్ధక వ్యాయామాలు నొప్పిని మరింత పెంచే అవకాశం ఉంటుంది. శరీరం తట్టుకోలేనంత బరువులు ఎత్తడం, తప్పు పద్ధతిలో వ్యాయామం చేయడం, తీవ్రతను ఒక్కసారిగా పెంచడం లేదా నొప్పి తీవ్రంగా ఉన్న సమయంలో వ్యాయామం చేయడం సమస్యలను పెంచుతాయి. అందుకే క్రమంగా తీవ్రతను పెంచడం చాలా ముఖ్యం. మొదట శరీరం తట్టుకోగలిగే స్థాయి నుంచి ప్రారంభించి, ఆ తర్వాత బరువు, పునరావృతాలు లేదా వ్యాయామ సమయాన్ని నెమ్మదిగా పెంచాలి. కొత్త వ్యాయామాల తర్వాత స్వల్పంగా కండరాల నొప్పి రావడం సాధారణమే. కానీ తీవ్రమైన లేదా నిరంతర నొప్పి, కొత్తగా నరాలకు సంబంధించిన లక్షణాలు లేదా అసలు సమస్య మరింత తీవ్రం కావడం వంటి సంకేతాలను నిర్లక్ష్యం చేయకూడదు.

కదలికలను ఆపవద్దు..

దీర్ఘకాలిక నొప్పి ఉందని పూర్తిగా కదలికలను ఆపాల్సిన అవసరం లేదు. అదే సమయంలో నొప్పిని పట్టించుకోకుండా బలవంతంగా వ్యాయామం చేయడం కూడా సరైన విధానం కాదు. నొప్పికి కారణం, శారీరక సామర్థ్యం, ప్రస్తుతం ఉన్న పరిమితులను పరిగణనలోకి తీసుకుని వ్యాయామాలను ఎంచుకోవాలి. తీవ్రమైన, పెరుగుతున్న లేదా కారణం తెలియని నొప్పి ఉన్నవారు వ్యాయామాలు ప్రారంభించే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది. అవసరాన్ని బట్టి వైద్యుడు లేదా ఫిజియోథెరపిస్ట్ సరైన కదలికలు, ప్రారంభించాల్సిన స్థాయి, వ్యాయామ తీవ్రతను క్రమంగా ఎలా పెంచాలో సూచిస్తారు.

సరైన పర్యవేక్షణతో చేసే బలవర్ధక వ్యాయామాలు కండరాల బలం, శారీరక పనితీరు, కదలికలపై నమ్మకాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ కొనసాగుతున్న భూసర్వే.. రంగంలోకి రెవెన్యూ అధికారులు

ఎర్రవల్లి: ఎర్రవల్లిలో భూములపై కొనసాగుతున్న రెవెన్యూ సర్వే సర్వే నంబర్ 325పై అధికారుల ప్రత్యేక దృష్టి మొత్తం 388 ఎకరాల భూముల పరిశీలన శాటిలైట్ మ్యాపింగ్‌తో భూముల హద్దుల పరిశీలన ఆక్రమణలని తేలితే భూముల స్వాధీనానికి చర్యలు సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై రెవెన్యూ అధికా రులు సర్వే కొనసాగిస్తున్నారు. ఎర్రవల్లితో పాటు వెంకటాపూర్, వరదరాజుపూర్ సరిహద్దుల్లో ఉన్న భూములను క్షుణ్ణంగా పరిశీ లిస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో నిలిచిన సర్వే.. సోమ వారం ఉదయం తిరిగి ప్రారంభమైంది.సర్వే నంబర్ 325 పరిధిలో ఉన్న ప్రభుత్వ, అసైన్డ్ భూములపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మొత్తం 388 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూముల్లో ప్రభుత్వ భూమి ఎంత? అసైన్డ్ భూమి ఎంత? ప్రస్తుతం ఎవరి అధీనంలో ఉంది? ప్రైవేటు పట్టా భూము లు ఎంతమేర ఉన్నాయి? అనే వివరాలను సేకరిస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్ రాథోడ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సేవ్యానాయక్, గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, స్థానిక తహసీల్దార్లతో కూడిన ప్రత్యేక బృందాలు సర్వేలో పాల్గొంటున్నాయి. శాటిలైట్ మ్యాపింగ్, ఆధునిక సాంకేతికతతో పాటు పాత రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తూ భూముల హద్దులను నిర్ధారిస్తున్నారు. సర్వే నంబర్ 35 పరిధిలో భూములు ఉన్న 100 మందికి పైగా రైతుల కు ఇప్పటికే అధికారులు నోటీసులు ఇచ్చారు. పట్టాదార్ పాస్‌పు స్తకాలు, ఇతర యాజమాన్య పత్రాలతో సర్వే ప్రాంతానికి రావాల ని సూచించారు.ఫామ్‌హౌస్ పరిసర భూముల కేటాయింపులు,



ధరణి రికార్డుల్లో అక్రమాలపై ఇటీవల అసెంబ్లీలో చర్చ జరిగిన నేపథ్యంలో ఈ విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సర్వే పూర్తయ్యాక సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి అందజేయనున్నారు. ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములు ఆక్రమణకు గురైనట్లు తేలితే.. నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుంది



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తూ ప్రజల మద్దతు పొందుతుంటే 22ఏ అంటూ రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్‌పై టీపీసీసీ సీనియర్ నేత రమ్యారావు మండిపడ్డారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుందని విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో ఆమె మాట్లాడారు. 'మాకు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు. నేను కేసీఆర్ సొంత అన్న బిడ్డను. కేటీఆర్ ఆరోపిస్తున్నట్లుగా ఆ వందల ఎకరాలలో మా భూమి ఎక్కడ ఉంది? నేను, కవిత ఇద్దరం ఇంటి వాళ్లం. మేము కాకుండా సంబంధంలేని సంతోష్ రావు కేసీఆర్ దగ్గర ఎందుకు ఉంటున్నాడు? ఆయన అడ్డగోలుగా సంపాదించి నన్ను, కవితను ఇంటి నుంచి బయటకు పంపిస్తే నువ్వు (కేటీఆర్) ఎందుకు మౌనంగా ఉంటున్నావు? నీకు సంతోష్ బినామీనా? ఎందుకు భయపడుతున్నావు?' అని రమ్యారావు వ్యాఖ్యానించారు.సంతోష్ రావుకు 2013లో క్వారీలో 25 శాతం వాటా ఉండేదని, 2015లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులో ముంపుకు గురైందంటూ సంతోష్ ఇంటి వాళ్లందరూ ఇళ్ల పట్టాలు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. కుదురుపాక గ్రామానికి సంబంధం లేని వారు కూడా ప్లాట్లు తీసుకున్నారని విమర్శించారు. కుదురుపాక గ్రామంలో ఒక్క సంతోష్ రావు, ఆయన కుటుంబ సభ్యులు కలిసి 8 ప్లాట్లు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. '2018లో సంతోష్ రావుకు రాజ్యసభలో అవకాశం ఇచ్చారు. ఆ సందర్భంగా సంతోష్ ఒక్క ప్లాట్‌ను మాత్రమే అఫిడవిట్‌లో చూపించారు. 8 ప్లాట్లు తీసుకుని ఒక్క ప్లాటే ఎలా చూపించారు? 200 గజాల భూమిని కూడా వదలకుండా అడ్డగోలు అక్రమాలకు పాల్పడ్డారు. అంతేకాకుండా కుదురుపాక గ్రామంలో మెయిన్ రోడ్డులో బాధితుల భూములను అడ్డగోలుగా కొన్నాడు' అని రమ్యా రావు పేర్కొన్నారు

హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉద్రిక్తత.. నిమజ్జనానికి అనుమతి ఇవ్వాలంటూ నిరసన.

హైదరాబాద్: నగరంలోని ట్యాంక్ బండ్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ట్యాంక్ బండ్‌పై గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి అనుమతి ఇవ్వకపోవ డాన్ని నిరసిస్తూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఆందోళ నకు దిగారు. నిమజ్జనంపై ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ట్యాంక్ బండ్ వద్ద బైఠాయించారు. నిరసనలో భాగంగా అక్కడ చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లను ఉత్సవ సమితి ప్రతినిధులు తొలగించారు. వారిని



పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో పలువురు పోలీసులు కిందపడిపోయారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ట్యాంక్ బండ్‌పై గణేశ్ నిమజ్జనానికి అనుమతి ఇవ్వాల్సిందేనని భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. బారికేడ్లను తొలగించిన అనంతరం వారు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా, గణేశ్ నిమజ్జనం వేళ ట్యాంక్ బండ్ వద్ద ఆంక్షలపై ఉత్సవ సమితి అభ్యం తరం వ్యక్తం చేస్తోంది. నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినప్పటికీ, ట్యాంక్ బండ్ వద్ద సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ట్యాంక్ బండ్ వద్ద నిరసనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

తెలంగాణ రైతులకు అలర్ట్.. సెప్టెంబర్ 30లోగా ఈ పని పూర్తి చేయాలి!

హైదరాబాద్ : తెలంగాణ రైతులకు ప్రభుత్వం కీలక సూచన చేసింది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని స్పష్టం చేసింది. రైతులకు ప్రత్యేక గుర్తింపు కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, రాయితీలు సులభంగా అందించేందుకు ఈ విధానాన్ని తీసుకొచ్చారు. ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతుకు ప్రత్యేకమైన ఫార్మర్ ఐడీ వస్తుంది.రైతుల నమోదు కోసం సెప్టెంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో అధికారులు గ్రామాల్లోకి వచ్చి రైతుల రిజిస్ట్రేషన్ చేస్తారు. అక్కడే రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. అలాగే మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వద్ద లేదా మీ సేవ కేంద్రంలోనూ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది.ఇప్పటికే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత వచ్చే ఫార్మర్ ఐడీ నంబర్‌ను జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి. పీఎం కిసాన్, రైతు భరోసా వంటి పథకాలకు ఈ ఐడీ అవసరం అవుతుంది.రిజిస్ట్రేషన్‌కు ఏం కావాలిఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు



చేసుకోవడానికి ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ అవసరం.ఫార్మర్ ఐడీతో ఏం ఉపయోగం?ఫార్మర్ ఐడీ ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, సేవలు, రాయితీలు, సబ్సిడీలు పొందేందుకు ఉపయోగపడుతుంది. బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందడంలోనూ ఇది సహాయపడు తుంది. ఎరువుల బుకింగ్‌కు ఉపయోగించే ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ యాప్‌లోనూ ఇది అవసరం. వరి, పత్తి, మొక్కజొన్న, కంది వంటి పంటలకు కనీస మద్దతు ధర పొందే ప్రక్రియ లోనూ ఫార్మర్ ఐడీ ఉపయోగపడుతుంది.
ఫార్మర్ ఐడీ ఎలా తెలుసుకోవాలి?
ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు తమ ఫార్మర్ ఐడీని ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చు. ముందుగా ఫార్మర్ రిజిస్ట్రీ అధికారిక వెబ్‌సైట్‌ను తెరవాలి. ఆధార్ నంబర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. మీ ఆధార్ నంబర్‌ను నమోదు చేయాలి. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేసి సబ్మిట్ చేస్తే మీ ఫార్మర్ ఐడీ నంబర్ స్క్రీన్‌పై కనిపిస్తుంది.
కాబట్టి ఇప్పటికే నమోదు చేసుకోని రైతులు సెప్టెంబర్ 30లోగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది.

మద్దూర్‌లో జగదీశ్ రెడ్డి ఫామ్‌హౌస్ పరిశీలించిన టీకాంగ్ నేతలు

హైదరాబాద్ : బీఆర్ఎస్ నేతలకు చెందినవని ఆరోపిస్తూ, ఆ భూముల నిజాలు నిగ్గుతేల్చేందుకు కాంగ్రెస్ నేతలు గత మూడు రోజులుగా బృందంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగోరోజు హస్తం పార్టీ ప్రజాప్రతినిధుల నిజనిర్ధారణ బృందం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూర్ చేరుకున్నారు. నాలుగోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటించారు.గత ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు, భూ కబ్జాలు జరిగాయని అవి ప్రజలకు చూపించేందుకే వెళ్తున్నామని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల బృందం వెల్లడించింది. ప్రజాభవన్ నుంచి బయలుదేరిన నిజనిర్ధారణ కమిటీ సభ్యులు బీఆర్ఎస్? నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా భవన్ నుంచి బస్సులో బయలుదేరారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి సంబంధించిన భూములను ప్రజలకు చూపిస్తామని తెలిపారు. మద్దూర్‌లో 50 ఎకరాల్లో జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ ఉందని, 50 ఎకరాల్లో ఇనామ్ భూములు ఉన్నాయని కాంగ్రెస్ నేతల ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగదీశ్‌రెడ్డి చెరువు కాల్వలు కాజేశారని వెల్లడించారు. జగదీష్ రెడ్డి 50 ఎకరాల భూమి ఫామ్ హౌస్ మ్యాప్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల



బృందం విడుదల చేసింది. ఇందులోనే 11 ఎకరాల ఇనామ్ భూములు ఉన్నట్లు ఆరోపించారు. ఇవాళ్టి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల నిజనిర్ధారణ కమిటీ పర్యటన ముగిసింది.కాంగ్రెస్ నేతలు విడుదల చేసిన ఫామ్ హౌస్ మ్యాప్లోజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూమిని పేదలకు ఎందుకు పంచి ఇవ్వలేదని చామల కిరణ్? కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఉన్నది పేదలకు పంచి ఇవ్వాలని గతంలో నాయకులు ఆలోచించేవారని, కొట్టాడి తెచ్చుకున్న తెలంగాణలో మాత్రం దోచుకుంటు న్నారని విమర్శించారు."కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూమిని పేదలకు ఎందుకు పంచి ఇవ్వలేదు. ఉన్నది పేదలకు పంచి ఇవ్వాలని గతంలో నాయకులు ఆలోచించేవారు. కొట్టాడి తెచ్చుకున్న తెలంగాణ లో మాత్రం దోచుకుంటున్నారు. ఉద్యమ సమయంలో లేని ఆస్తులు అధికారంలోకి వచ్చాక ఎలా వచ్చాయి?. 162/223 సర్వే నెంబర్‌లో 50 ఎకరాలు ఎక్కడి నుంచి సంపాదించారు?. బలిదానాలుతో వచ్చిన తెలంగాణలో ఫామ్‌హౌస్ సంస్కృతి తీసుకొచ్చారు. 50 ఎకరాల్లో ఇనామ్ భూములు ఉన్నాయి. ఈ ఫామ్‌హౌస్‌లో ఇనామ్ భూములు ఉంటే పేదలకు పంచాలి"

బండ్లగూడ ఆర్టీవో ఆఫీసులో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు.. ముగ్గురు అధికారులపై సస్పెన్షన్ వేటు



హైదరాబాద్, సెప్టెంబర్ 21 : బండ్లగూడ ఆర్టీవో ఆఫీసులో ఏసీబీ అధికారులు (సోమవారం) ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆర్టీవో అధికారులపై ఆయా వాహనదారుల నుంచి పలు ఫిర్యాదులు అందడంతో ఏసీబీ రంగంలోకి దిగినట్లు సమాచారం. తమ దగ్గర సరైన కాగితాలు ఉన్నా ఆర్టీవో కార్యాలయం చుట్టూరా తిప్పుకుంటున్నారని వాహనదారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే, కానిస్టేబుల్ అరుణ్ కార్యాలయంలోని చాంబర్‌లో నగదు లెక్కిస్తున్న వీడియో దృశ్యాలు రికార్డయ్యాయి.నగదు లెక్కిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారుల సోదాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆర్టీవో అధికారులను ఏసీబీ బృందం ప్రశ్నిస్తోంది. ఆర్టీవో కార్యాలయంలో గంటకు పైగానే సోదాలు కొనసాగుతున్నాయని సమాచారం. ఏసీబీ అధికారులు ఆయా ఫైళ్లను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. తనిఖీలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడయ్యే

ట్యాంక్‌బండ్ వద్ద తీవ్ర ఉద్రిక్తత.. పోలీసులతో ఉత్సవ సమితి ఘర్షణ.. బారికేడ్లు తొలగింపు!

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై గణేశ్ విగ్రహాల నిమజ్జనం అంశం మరోసారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. హుస్సేన్‌సాగర్‌లో ట్యాంక్ బండ్ వైపు విగ్రహాల నిమజ్జనానికి అనుమతి లేదంటూ అధికారులు ఏర్పాటు చేసిన ఆంక్షలను వ్యతిరేకిస్తూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆందోళనకు దిగింది. ఈ క్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం,



తోపులాట చోటుచేసుకున్నాయి. దీంతో ట్యాంక్‌బండ్ పరిసరాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.వివరాల్లోకి వెళితే.. ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాలకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉత్సవ సమితి ప్రతినిధులు అక్కడ బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన కొన్ని బారికేడ్లను తొలగించేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ తోపులాటలో కొందరు పోలీసులు కిందపడిపోయినట్లు సమాచారం. అప్రమత్తమైన ఉన్నతాధికారులు అదనపు బలగాలను మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.మరోవైపు తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే పర్యావరణ పరిరక్షణ కోసం హుస్సేన్‌సాగర్‌లో, ముఖ్యంగా ట్యాంక్‌బండ్‌పై ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాల నిమజ్జనాన్ని నియంత్రిస్తున్నట్లు జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇందులో భాగంగానే టఇక్కడ నిమజ్జనం నిషిద్ధమంటూ ప్లెక్సీలను కూడా పెట్టారు.అయితే, ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్లాట్లపై దృష్టి సారించింది. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్ ప్రాంతాల్లో మట్టి, పర్యావరణ హిత విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను సిద్ధం చేస్తున్నారు. పీఓపీ విగ్రహాల కోసం ప్రత్యేకంగా కృత్రిమ కొలనులను (బేబీ పాండ్స్) ఏర్పాటు చేస్తున్నారు.

పెద్దాసుపత్రుల్లో రోగుల కష్టాలు - రాత్రుల్లో చుక్కలు చూపిస్తున్న వైద్యులు

హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన ఓ గర్భిణికి అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో వెంటనే నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. ఆమెను అత్యవసర విభాగంలో చేర్చారు. నొప్పులతో అవస్థలు పడుతోందని ఆమె కుటుంబ సభ్యులు వైద్య సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. అయితే సమాచారమిచ్చి 45 నిమిషాలు గడుస్తున్నా, వారి నుంచి ఎలాంటి స్పందనా లేదు. అక్కడి వైద్య సిబ్బంది ఎవరూ పట్టించుకోలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు ఆమెను దగ్గరిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్య సిబ్బంది తక్షణం స్పందించింది. వెంటనే చికిత్స చేయడంతో ఆమె పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. నిలోఫర్‌లోనే ఉంచితే ఆమె పరిస్థితి ఏమయ్యేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.రోగులకు చుక్కలు చూపిస్తున్న వైద్యులు ఈ తరహాలోనే తాజాగా నిమ్స్ ఆస్పత్రిలోని అత్యవసర విభాగంలో చేరిన ఓ రోగికి సేవలందించడంలో ఆలస్యం చేశారు. దీంతో రోగి కుటుంబసభ్యులు వైద్యులను నిలదీశారు. అది వివాదంగా మారి చివరకు పోలీసుల కేసు వరకు వెళ్లింది. గాంధీ,



ఉస్మానియా, నిలోఫర్, పేట్లబుర్జు తరతర ఆస్పత్రుల్లో అర్ధరాత్రి సమయాల్లో వైద్య సేవలు అవసరమైతే రోగులకు చుక్కలు కనిపిస్తున్నాయి. సరైన సమయానికి చికిత్స అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి.అందుబాటులో ఉండని సీనియర్ వైద్యుల సాధారణంగా రాత్రి వేళలో సీనియర్ వైద్యుల పర్యవేక్షణలో సేవలం దించాల్సి ఉంటుంది. అయితే పలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీనియర్లపైనే ఈ భారం పడుతోంది. సీనియర్ వైద్యులు జూనియర్లకు ఈ బాధ్యతలప్పగించి చేతులు దులుపుకుంటున్నారు. ఈ కారణంగా పీజీలు, రెసిడెంట్ వైద్యులపై ఈ పని భారం పడుతోంది. ఈ నేపథ్యంలోనే కొన్నిసార్లు వైద్య సేవల్లో ఏమాత్రం జాప్యం జరిగినా రోగుల కుటుంబీకులు వైద్య సిబ్బందితో వాగ్వా దాలకు దిగుతున్నారు.ఈ నేపథ్యంలోనే పలు ఆస్పత్రుల్లో గొడవలు జరుగుతున్నా యి. ఇలాంటి సమయాల్లో సీనియర్ వైద్యులు అందుబాటులో ఉంటే సర్దుబా టు చేసే వీలుంటుంది. ఓ వైపు పని ఒత్తిడి, మరోవైపు ఈ తరహా గొడవల కారణంగా విధుల్లో ఉన్న పీజీలు, రెసిడెంట్లు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రభావం రోగుల సేవలపై పడుతోంది. ఆస్పత్రుల్లో రోగులకు అందుతున్న సేవలు, సిబ్బంది, వైద్యుల విధులను పర్యవేక్షిం చాల్సిన ఆర్ఎంఓలు చాలా మంది సమర్థంగా పని చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా రాత్రి పూట అత్యవసర విభాగాలు, వార్డ్‌లలో పర్యటించి ఆయా ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నాయి అనే సమాచారా న్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఆపై వారు తగిన చర్యలు తీసుకొని పరిష్కరిస్తారు. అయితే కొందరు రాత్రి 10 గంటలు దాటితే వారి గదుల నుంచి బయటకు రావడం లేదనే విమర్శలూ ఉన్నాయి.చిన్న చిన్న కారణాలతో ప్రాణాలు పోతున్నా
హైదరాబాద్‌లోని పెద్దాసుపత్రులకు రాత్రి సమయాల్లో దాదాపుగా 20 నుంచి 30 వరకు అత్యవసర కేసులు వస్తుంటాయి. రాజధానికి చుట్టుపక్కల జరిగే ప్రమాదాలు, నలువైపుల ఉన్న జిల్లాల నుంచి ఎమర్జెన్సీ కేసులు ఈ ఆస్పత్రులకు రిఫర్ చేస్తుంటారు. ఇలాంటి కేసుల్లో గోల్డెన్ అవర్ (తొలి గంట)లోనే చికిత్సలు అందించాల్సి ఉంటుంది. సేవల్లో జాప్యం, వెంటిలేటర్లు లేకపోవడం వంటి చిన్న చిన్న కారణాల వల్ల కొన్నిసార్లు అంబులెన్సు లోనే రోగులు ప్రాణాలు విడుస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.

న్యూజిలాండ్ టూర్‌కు టీమిండియా కెప్టెన్ ఛేంజ్.. గిల్ స్థానంలో శ్రేయస్.



వచ్చే అక్టోబర్ అలాగే నవంబర్ నెలలలో భారత క్రికెట్ జట్టు న్యూజిలాండ్ దేశంలో పర్యటించనుంది. ఈ పర్యటనలో భాగంగా ఐదు టీ20లు, ఐదు వన్డేలు అలాగే రెండు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అయితే ఈ టూర్ షెడ్యూల్ చాలా టైట్?గా ఉండటంతో టీమిండియా మేనేజ్‌మెంట్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ముఖ్యంగా వన్డే సిరీస్ ముగిసిన వెంటనే కేవలం మూడు రోజుల వ్యవధిలోనే టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుండటం ఆటగాళ్లపై తీవ్రమైన భారాన్ని మోపుతోంది. ఈ బిజీ క్యాలెండర్ కారణంగా జట్టు కూర్పులో మార్పులు చేయాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది.గిల్ స్థానంలో పగ్గాలు అందుకోనున్న శ్రేయస్సన్డే సిరీస్ చివరలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తోపాటు జస్‌ప్రీత్ బుమ్రా, కేఎల్ రాహుల్, మహమ్మద్ సిరాజ్ వంటి స్టార్ ఆటగాళ్లు సిరీస్‌ను మధ్యలోనే విడిచిపెట్టే అవకాశం ఉంది. టెస్ట్ మ్యాచ్‌లకు ముందు న్యూజిలాండ్ పిచ్‌లపై తగినంత ప్రాక్టీస్ చేయడానికి ఈ నిర్ణయం తీసుకోనున్నారు. ఇలాంటి పరిస్థితులలో చివరి రెండు వన్డే మ్యాచ్‌లకు వైస్ కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. యంగ్ ప్లేయర్లతో కూడిన ఈ కీలక మ్యాచ్‌లలో అయ్యర్ కెప్టెన్సీ సామర్థ్యానికి అసలు పరీక్ష ఎదురుకానుంది.

కోచింగ్ సిబ్బందిలో కూడా మార్పులుకేవలం ఆటగాళ్లు మాత్రమే కాకుండా భారత జట్టు కోచింగ్ సిబ్బంది కూడా రెండుగా విడిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మూడో వన్డే ముగిసిన వెంటనే టెస్ట్ జట్టుతో కలిసి ప్రత్యేక శిక్షణకు వెళ్లనున్నారు. ఆయనతో పాటు కొద్దిమంది సహాయక కోచ్‌లు కూడా టెస్ట్ ప్రిపరేషన్ కోసం పయనం కానున్నారు. మిగిలిన కోచింగ్ స్టాఫ్ మాత్రం వన్డే సిరీస్ పూర్తిగా ముగిసే వరకు పరిమిత ఓవర్ల జట్టుతోనే కొనసాగనున్నారు. షెడ్యూల్ ఒత్తిడి కారణంగా మేనేజ్‌మెంట్ ఈ వినూత్న ప్రణాళికను అమలు చేయాలని భావిస్తోంది.టెస్ట్ సిరీస్ కోసం కఠిన సన్నాహాలభారత టెస్ట్ జట్టుకు తగిన సమయం దక్కాలనే ఉద్దేశంతోనే ఈ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. కివీస్ గడ్డపై సవాల్‌తో కూడిన టెస్ట్ మ్యాచ్‌లలో రాణించాలంటే ముందుగా రెడ్ బాల్ క్రికెట్‌పై పూర్తి ఏకాగ్రత అవసరం. అందుకే కెప్టెన్ గిల్ స్వయంగా ముందే తగిన ప్రాక్టీస్ కోసం డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ మొత్తం పరిణామాలు రాబోయే సిరీస్‌ను మరింత రసవత్తరంగా మారుస్తున్నాయి.

బంగారం కొనాలనుకునేవారికి అలర్ట్..



ప్రస్తుతం బంగారం, వెండి ధరలు దిగి వస్తున్నాయి. ఇటీవల భారీగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు.. ప్రస్తుతం దిగి వస్తున్నాయి. పెరుగుతున్న ముడి చమురు ధరలు, ద్రవ్యోల్బణ ఆందోళనలు బంగారం ధరలపై ఒత్తిడిని పెంచుతున్నాయి. బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉన్నాయి. ఈరోజు సెప్టెంబర్ 16న ఈ రెండు లోహాల ధరలు తగ్గాయి.మంగళవారం వీజశ ఎక్స్చేంజ్‌లో బంగారం, వెండి ధరలు తగ్గాయి. అక్టోబర్ 5, 2026 గడువు తేదీ గల గోల్డ్ ఫ్యూచర్స్, రూ.494 (0.33%) తగ్గి, 10 గ్రాములకు రూ.1,50,736 వద్ద ట్రేడ్ అయ్యాయి. ట్రేడింగ్ సమయంలో, బంగారం కనిష్టంగా రూ.1,50,650 మరియు గరిష్టంగా రూ.1,51,553 ను తాకింది.ఇదిలా ఉండగా, డిసెంబర్ 4, 2026 గడువు తేదీ గల సిల్వర్ ఫ్యూచర్స్, కిలోకు రూ. 2,31,202 వద్ద 0.64% లేదా రూ. 1,488 మేర తగ్గి ట్రేడవుతున్నాయి. బులియన్ మార్కెట్‌లో స్పష్టమైన అమ్మకాల ఒత్తిడి, సిల్వర్ ఇంట్రాడే శ్రేణి రూ. 2,30,816 , రూ. 2,32,546 మధ్య కొనసాగింది.తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు:ఈరోజు హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.

విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,310 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,540, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,15,020 వద్ద కొనసాగుతోంది.

ముంబైలో24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,18,090 వద్ద కొనసాగుతోంది.

ఇక వెండి విషయానికొస్తే..రూ.2,44,900 వద్ద ట్రేడవుతోంది.

జపాన్‌తో తలపడే టీమిండియా ప్లేయింగ్ 11 ఇదే.



టీమిండియా జపాన్ పర్యటనకు చేరుకుంది. అక్కడ ఆసియా క్రీడలకు ముందు జపాన్‌తో ఏకైక టీ20 మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ కేవలం ఒక వార్మప్ మ్యాచ్‌గానే కాకుండా, అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో భారత్, జపాన్ జట్లు తొలిసారి తలపడనున్నాయి కాబట్టి దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ ఏకైక టీ20 మ్యాచ్‌ను సుజుకి కప్ పేరుతో నిర్వహిస్తున్నారు. టీమిండియా నిన్న జపాన్‌కు చేరుకుంది. ఈరోజు తోచిగి ప్రీఫిక్చర్ లోని సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్‌లో తొలి ప్రాక్టీస్ సెషన్ జరగనుంది. రేపు మంగళవారం ఈ మ్యాచ్ భారత ప్రకారం ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది.ఈ మ్యాచ్ తర్వాత, ఆగస్టు 24 నుంచి ఆసియా గేమ్స్‌లో పురుషుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. అందువల్ల, జపాన్‌తో జరిగే ఈ టీ20 మ్యాచ్ భారత్ వర్సెస్ జపాన్ ఇరు జట్లకు ఆసియా క్రీడలకు ముందు ఒక విలువైన అవకాశంగా ఉపయోగపడనుంది.టీమిండియా ప్లేయింగ్ 11లో యువ ఆటగాళ్లకు ప్రాధాన్యత..జపాన్‌తో జరిగే ఏకైక టీ20 మ్యాచ్ కోసం టీమిండియా ప్లేయింగ్ 11 ఎలా ఉండబోతుందనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. అంచనా ప్రకారం, సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చి యువ ఆటగాళ్లకు తుది జట్టులో అవకాశం కల్పించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వైభవ్ సూర్యవంశీ, సంజు శాంసన్‌లు ఓపెనర్లుగా బరిలోకి దిగే అవకాశాలున్నాయి. జస్ప్రీత్ బుమ్రా, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్‌లకు ఈ మ్యాచ్‌లో విశ్రాంతినివ్వనున్నట్లు తెలుస్తోంది.బ్యాటింగ్ ఆర్డర్‌లో, ఫస్ట్ డౌన్ లో కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించనున్నాడు. ఆ తర్వాత తిలక్ వర్మ బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. జట్టు కూర్పులో నలుగురు ఆల్ రౌండర్లను బరిలోకి దింపే అవకాశాలు కనిపిస్తున్నాయి. శివమ్ దూబే, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, విప్రజ్ నిగమ్ ఆల్ రౌండర్ల కోటాలో ప్లేయింగ్ 11లోకి ఎంపికయ్యే అవకాశాలున్నాయి. ఫాస్ట్ బౌలర్లుగా అర్ష్‌దీప్ సింగ్, ఎస్. ఠాకూర్ లకు తుది జట్టులో అవకాశం రానుంది. స్పిన్ బాధ్యతలు రవి బిష్ణోయ్ చూసుకునే అవకాశం ఉంది.మొత్తంమీద, ఈ ఏకైక టీ20 కోసం సంజు శాంసన్, వైభవ్ సూర్యవంశీ, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, విప్రజ్ నిగమ్, రవి బిష్ణోయ్, ఎస్. ఠాకూర్, అర్ష్‌దీప్ సింగ్‌లతో కూడిన ప్లేయింగ్ 11 బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.వీవీఎస్ లక్ష్మణ్ పర్యవేక్షణలో జట్టు..ఈ జపాన్ పర్యటన, ఆసియా గేమ్స్‌లో టీమిండియా వీవీఎస్ లక్ష్మణ్ పర్యవేక్షణలో ఆడనుంది. గౌతమ్ గంభీర్ కాకుండా లక్ష్మణ్ కోచ్‌గా వ్యవహరించడం విశేషం. ఈ ప్లేయింగ్ 11 కేవలం జపాన్‌తో జరిగే ఏకైక టీ20 మ్యాచ్ కోసమే రూపొందించబడింది. ఆ తర్వాత జరిగే ఆసియా గేమ్స్‌లో భారత జట్టు మెయిన్ స్క్వాడ్‌తో బరిలోకి దిగనుంది. ఈ మ్యాచ్ ద్వారా యువ ఆటగాళ్లు తమ సత్తాను నిరూపించుకోవడానికి అద్భుతమైన అవకాశం లభించనుంది.

20 ఏళ్ల పెట్టుబడి ప్రణాళిక.. దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి..?



భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టడం అంటే ప్రతి నెల కొంత మొత్తాన్ని సేవింగ్స్‌లోకి మళ్లించడం మాత్రమే కాదు. ఏ లక్ష్యం కోసం ఎంత డబ్బు అవసరం? ఆ డబ్బు ఎప్పుడు అవసరం? అందుకోసం ఇప్పటి నుంచి ఎంత పెట్టుబడి చేయాలి? అనే విషయాలను ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవడం చాలా ముఖ్యం. 20 ఏళ్ల వంటి దీర్ఘకాలిక ప్రణాళికలో ఈ విధానం మరింత ఉపయోగకరంగా ఉంటుంది. రాబోయే 20 ఏళ్లలో ఎదురయ్యే ప్రధాన ఆర్థిక అవసరాలను ముందుగా రాసుకోవాలి.

భారీ లక్ష్యాలకు ప్రాధాన్యత

20 ఏళ్లకు రూపొందించే పెట్టుబడి ప్రణాళికలో.. ముందుగా భారీ లక్ష్యాలకు ప్రధాన్యత ఇవ్వాలి. ఇల్లు కొనడం, పిల్లల ఉన్నత విద్య, పిల్లల వివాహం, రిటైర్మెంట్ వంటి భారీ లక్ష్యాలను ఇందులో చేర్చాలి. ప్రతి లక్ష్యానికి ఒక నిర్దిష్ట మొత్తాన్ని, దాన్ని సాధించాల్సిన తేదీని నిర్ణయించుకోవాలి.

అన్ని లక్ష్యాల కోసం ఒకే పెట్టుబడి బకెట్‌ను ఉపయోగించడం కంటే ఒక్కో లక్ష్యానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం మంచిది. సాధారణంగా ఏడాదిలోపు అవసరమయ్యే లక్ష్యాలను స్వల్పకాలికంగా, 1--8 ఏళ్ల మధ్య లక్ష్యాలను మధ్యకాలికంగా, 8 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఉన్న లక్ష్యాలను దీర్ఘకాలికంగా పరిగణించవచ్చు.

ద్రవ్యోల్బణాన్ని మర్చిపోవద్దు

ఈ రోజు ఒక లక్ష్యానికి అవసరమయ్యే మొత్తం, 10 లేదా 15 ఏళ్ల తర్వాత అదే మొత్తంగా ఉండకపోవచ్చు. విద్య, ఇల్లు, వైద్యం వంటి ఖర్చులు కాలక్రమంలో పెరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల భవిష్యత్ లక్ష్యాన్ని లెక్కించేటప్పుడు ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

తక్కువ కాలంలో అవసరమయ్యే డబ్బుకు స్థిరత్వం, లిక్విడిటీకి ప్రాధాన్యత ఇవ్వాలి. మరోవైపు 15--20 ఏళ్ల తర్వాత అవసరమయ్యే డబ్బుకు మార్కెట్ హెచ్చుతగ్గులను తట్టుకునేంత సమయం ఉంటుంది. కాబట్టి పెట్టుబడి ఎంపికలో లక్ష్య కాలవ్యవధి, రిస్క్ తీసుకునే సామర్థ్యం, వ్యక్తిగత పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి. వివిధ ఆస్తి వర్గాల్లో పెట్టుబడులు విభజించడం ద్వారా రిస్క్‌ను కొంత మేర తగ్గించుకోవచ్చు, అయితే నష్టాల అవకాశాన్ని పూర్తిగా తొలగించలేం.

రిటైర్మెంట్‌కు ప్రత్యేక స్థానం

ఇల్లు, పిల్లల చదువు వంటి సమీప లక్ష్యాల మధ్య రిటైర్మెంట్ కోసం పెట్టుబడిని వాయిదా వేయకూడదు. 20 ఏళ్ల ఆర్థిక ప్రణాళికలో రిటైర్మెంట్ లక్ష్యానికి ముందుగానే స్థానం కల్పించాలి. దీర్ఘకాలిక రిటైర్మెంట్ పొదుపు కోసం కూడా ఒక ఎంపికగా పరిగణించవచ్చు.

ప్రతి ఏడాది ప్రణాళికను సమీక్షించాలి

పెట్టుబడి ఎంత రాబడి ఇచ్చిందనే దానికంటే, అది నిర్దేశించిన ఆర్థిక లక్ష్యానికి చేరువ చేస్తుందా లేదా అనేది ముఖ్యం. కనీసం ఏడాదికి ఒకసారి ప్రణాళికను సమీక్షించాలి. ఆదాయం, ఖర్చులు, కుటుంబ పరిస్థితులు లేదా ఉద్యోగంలో మార్పులు వచ్చినప్పుడు కూడా పెట్టుబడి ప్రణాళికను సవరించాలి.

ఆదాయం పెరిగినప్పుడు పెట్టుబడినీ పెంచాలి

20 ఏళ్ల ప్రణాళికను ప్రారంభించిన మొత్తంతోనే కొనసాగించాల్సిన అవసరం లేదు. ఆదాయం పెరిగే కొద్దీ పెట్టుబడిని కూడా

47 ఏళ్ల వయసులోనూ తగ్గేదేలే.. సీపీఎల్ 2026లో అత్యధిక వికెట్లు తీసి రికార్డ్



: కరీబియన్ ప్రీమియర్ లీగ్ 2026 టోర్నమెంట్ ఇప్పుడు అత్యంత రసవత్తరమైన తుది దశకు చేరుకుంది. భారత కాలమానం ప్రకారం సోమవారం సెప్టెంబర్ 21వ తేదీన ఉదయం నాలుగున్నర గంటలకు సీపీఎల్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈసారి జరిగే పోరులో యాంటిగ్వా అండ్ బార్బుడా ఫాల్కన్స్ అలాగే జమైకా కింగ్స్‌మన్ జట్లు తలపడనున్నాయి. ఈ టోర్నమెంట్‌లో ఎన్నో ఆసక్తికరమైన సంఘటనలు చోటుచేసుకోగా, బౌలర్ల విభాగంలో ఒక సీనియర్ ఆటగాడు ప్రదర్శించిన అద్భుతమైన ప్రతిభ అందరి దృష్టిని విపరీతంగా ఆకర్షిస్తోంది.పాకిస్థాన్‌లోని లాహోర్‌లో జన్మించిన ఇమ్రాన్ తాహిర్ దక్షిణాఫ్రికా తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో అనేక అద్భుతాలు సృష్టించారు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరఫున ఎంఎస్ ధోనీతో కలిసి 27 మ్యాచ్‌లు ఆడిన ఆయన, ఇప్పుడు తన 47 ఏళ్ల వయసులోనూ అదరగొడుతున్నారు. సీపీఎల్ 2026 టోర్నమెంట్‌లో ఆడిన 12 మ్యాచ్‌లలో అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన కనబరిచి మొత్తం 16 వికెట్లు పడగొట్టారు. తన అద్భుతమైన ఎకానమీ రేట్ కారణంగా ఆయన ప్రస్తుతం వికెట్ల తీతలో మొదటి స్థానంలో నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచారు.అయితే ఇమ్రాన్ తాహిర్ సారథ్యం వహించిన గయానా అమెజాన్ వారియర్స్ జట్టు రెండో క్వాలిఫైయర్ మ్యాచ్‌లో ఓడిపోయి టోర్నమెంట్ నుంచి వెనుదిరిగింది. తాహిర్‌తో పాటు హుసైన్ షా అలాగే మాథ్యూ ఫోర్డ్ కూడా సమానంగా 16-16 వికెట్లు పడగొట్టినప్పటికీ, మెరుగైన ఎకానమీ రేట్ కారణంగా తాహిర్ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఫైనల్ మ్యాచ్ ఆడనున్న జమైకా ఆటగాడికి తాహిర్ రికార్డ్‌ను అధిగమించే అవకాశం ఉంది. ఇక బ్యాటింగ్ విభాగంలో క్వింటన్ డికాక్ అత్యధికంగా 392 పరుగులు సాధించి టాప్ స్కోరర్‌గా నిలిచారు.యువ ఆటగాళ్లకు సైతం తీసిపోని విధంగా మైదానంలో పరుగెడుతూ వికెట్లు పడగొట్టాక సంబరాలు చేసుకునే తాహిర్ శైలి అందరినీ అలరిస్తోంది. ఫిట్‌నెస్ విషయంలో ఆయన చూపుతున్న శ్రద్ధ నేటి యువతకు ఒక చక్కటి స్ఫూర్తిని ఇస్తోంది. సుదీర్ఘకాలం పాటు క్రికెట్ ఆడిన అనుభవాన్ని రంగరించి క్లిష్ట సమయాల్లో జట్టుకు విజయాలు అందించడంలో తాహిర్ ఎప్పుడూ ముందుంటారు. ఈ టోర్నమెంట్‌లో ఆయన సాధించిన ఈ ఘనత ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది.

కొండెక్కిన చికెన్, కోడి గుడ్ల ధరలు.. సామాన్యులకు మరో షాక్.. తెలుగు రాష్ట్రాల్లో కిలో చికెన్ ఎంతంటే..



నాన్ వెజ్ తినేవారికి బ్యాడ్ న్యూస్. చికెన్ ధరలు కొండెక్కుతున్నాయి. గత కొద్ది రోజుల క్రితం కిలో చికెన్ రూ.230కే లభించగా.. ఇప్పుడు మళ్లీ ఆకాశాన్నంటుతున్నాయి. ఆది వారం కావడంతో చికెన్ తినేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తుంటారు. అయితే పెరిగిన ధరలు సామాన్యులపై భారం పెంచుతోంది. శ్రావణం మాసం పూర్తయిన దగ్గర నుంచి ధరలు కొద్దికొద్దిగా పెరుగుతూ వస్తోన్నాయి. త్వరలో పండుగలు రానున్న క్రమంలో మళ్లీ పుంజుకుంటున్నాయి. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశముందని వ్యాపారులు చెబుతున్నారు. దసరా, దీపావళి వంటి పండగలు రానుండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో ధరలు ఎలా ఉన్నాయనేది చూద్దాం.తెలుగు రాష్ట్రాల్లో కిలో చికెన్ ఎంతంటే..?-హైదరాబాద్‌లో కిలో స్కిన్ లెస్ చికెన్ రూ.252 పలుకుతుండగా.. డ్రస్స్‌డ్ చికెన్ రూ.223, రిటైల్ లైవ్ బర్డ్ రూ.144, ఎక్స్ ఫారం లైవ్ బర్డ్ రూ.117కు లభిస్తున్నాయి.-కరీంనగర్ జోన్‌లో కేజీ స్కిన్‌లెస్ చికెన్ రూ.252, డ్రస్స్‌డ్ స్కిన్ రూ.223, రిటైల్ లైవ్ బర్డ్ రూ.144, ఫారం దగ్గర లైవ్ బర్డ్ రూ.117 పలుకుతున్నాయి.

-విజయవాడ జోన్‌లో కిలో స్కిన్ లెస్ చికెన్ రూ.266, డ్రస్స్‌డ్ చికెన్ రూ.236, ఫారం దగ్గర లైవ్ బర్డ్ రూ.125, రిటైల్ లైవ్ బర్డ్ రూ.152 వద్ద కొసాగుతున్నాయి.

పెరిగినకోడి గ్రుడ్ల ధరలు

సామాన్యుడికి అందుబాటులో ఉండే కోడిగ్రుడ్ల ధరలు కూడా భారీగా పెరిగాయి. చికెన్ ధరలతో పాటు వీటి ధరలు కూడా ఎగబాకాయి. విజయవాడలో 12 గ్రుడ్ల రిటైల్ ధర రూ.80గా ఉంది. హైదరాబాద్ జోన్‌లో 12 గ్రుడ్ల రిటైల్ ధర రూ.76గా ఉంది. మొన్నటివరకు 12 గ్రుడ్ల ధర రూ.70గా ఉండగా.. ఇప్పుడు మరింతగా పెరిగాయి. చికెన్, గ్రుడ్ల ధరలు రెండూ పెరగడం సామాన్యులకు షాక్‌గా చెప్పవచ్చు. మొన్నటివరకు కిలో చికెన్ రూ.230 వద్ద ఉండగా.. ఇప్పుడు రూ.250 నుంచి రూ.270 వద్ద పలుకుతున్నాయి. పండుగల సీజన్ రానున్న క్రమంలో ధరలు మరితం ఎగబాకనున్నాయని చెప్పవచ్చు. పౌల్ట్రీ ఉత్పత్తి, సరఫరా వ్యత్యాసాల కారణంగా వ్యాపారులు ధరలను పెంచారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు పెరిగాయి. షుగర్, వంట నూనె, గ్యాస్ ధరలు పెరిగాయి. దీంతో పాటు గత కొంతకాలంగా ఉల్లి ఘాటెక్కిస్తోంది. కిలో ఉల్లి రూ.70 పలుకుతోంది. పాల ధరలు కూడా ఇటీవల పెరిగాయి. ఎల్‌నీవో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో పంట సాగు తగ్గింది. ధరలు పెరగడానికి ఇదే కారణమవుతోంది.



యాక్షన్ సీన్స్‌తో దుమ్ములేపిన రష్మిక మందన్న.. మెంటలెక్కిస్తున్న మైసా టీజర్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. కమర్షియల్ చిత్రాలతో పాటు విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనలోని నటనను మరో కోణంలో ఆవిష్కరిస్తున్నారు. ఈ క్రమంలో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. దాదాపు షూటింగ్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేసింది. ఈ టీజర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.ఏం పాటరా బాబు..! యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న సాంగ్.. విన్నకొద్దీ వినాలనిపించేలా ఉందిగామైసాలో రష్మిక ఇంతకుముందెన్నడూ కనిపించని రీతిలో సరికొత్త అవతారంలో దర్శనమిచ్చారు. గిరిజన గోండు మహిళ పాత్రలో ఆమె పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకునేలా కనిపించారు. కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, యాక్షన్ సన్నివేశాల్లోనూ తనదైన శైలిలో మెప్పించనున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. తన తండ్రి కోసం, తన వాళ్ల కోసం పోరాడే మహిళగా రష్మిక పాత్రను తీర్చిదిద్దినట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. కష్టకాలంలో తన ప్రజల కోసం ఆమె చేసే పోరాటమే కథలో కీలకాంశంగా ఉండబోతున్నట్లు కనిపిస్తోంది.తెలుగు సినిమా దెబ్బకు కన్నీళ్లు పెట్టుకుంటున్న నార్త్ ఆడియన్స్.. ఓటీటీలో దూసుకుపోతున్న మూవీటీజర్ ఆద్యంతం యాక్షన్ సన్నివేశాలతో నిండిపోయింది. అడవులు, గిరిజన ప్రాంతాల నేపథ్యంలో సాగే కథకు తగ్గట్టుగా విజువల్స్‌ను తెరకెక్కించిన తీరు ఆకట్టుకుంటోంది. రష్మిక పాత్రలోని మాస్ షేడ్స్, యాక్షన్ సీన్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. ఇక టీజర్‌లో జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యాక్షన్ సన్నివేశాలకు తగ్గట్టుగా ఆయన అందించిన మ్యూజిక్ టీజర్‌కు మరింత ఇంపాక్ట్ తీసుకొచ్చింది. సినిమాటోగ్రఫీ, విజువల్స్ కూడా కథకు తగ్గట్టుగా కనిపిస్తున్నాయి. కొత్త తరహా యాక్షన్ థ్రిల్లర్‌గా 'మైసా' విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న 'మైసా'లో ర్తోంది. కష్టకాలంలో తన ప్రజల కోసం ఆమె చేసే పోరాటమే కథలో కీలకాంశంగా ఉండబోతున్నట్లు కనిపిస్తోంది.తెలుగు సినిమా దెబ్బకు కన్నీళ్లు పెట్టుకుంటున్న నార్త్ ఆడియన్స్.. ఓటీటీలో దూసుకుపోతున్న మూవీటీజర్ ఆద్యంతం యాక్షన్ సన్నివేశాలతో నిండిపోయింది. అడవులు, గిరిజన ప్రాంతాల నేపథ్యంలో సాగే కథకు తగ్గట్టుగా విజువల్స్‌ను తెరకెక్కించిన తీరు ఆకట్టుకుంటోంది. రష్మిక పాత్రలోని మాస్ షేడ్స్, యాక్షన్ సీన్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. ఇక టీజర్‌లో జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతరష్మిక పాత్ర ఎలా ఉండబోతుందనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. టీజర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రష్మిక కెరీర్‌లో మరో డిఫరెంట్ మూవీగా 'మైసా' నిలుస్తుందా? గిరిజన మహిళగా ఆమె పాత్ర ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో తెలియాలంటే నవంబర్ 27 వరకు వేచి చూడాల్సిందే.



విడాకులపై క్లారిటీ ఇచ్చిన మేం వయసుకు వచ్చాం హీరోయిన్.

తెలుగు ప్రేక్షకులకు 'మేం వయసుకు వచ్చాం' సినిమాతో పరిచయమైన నటి నీతి టేలర్ ప్రత్యేక పరిచయం అవసరం లేని పేరు. ఈ సినిమాలో ఆమె తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. తెలుగులో ఆమె సినిమాల సంఖ్య తక్కువే అయినప్పటికీ.. నటిగా మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. ఆ తర్వాత హిందీ టెలివిజన్‌లో వరుస అవకాశాలు అందుకుంటూ బుల్లితెరపై తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. సీరియల్స్‌తో పాటు రియాలిటీ షోలు, మ్యూజిక్ వీడియోల్లోనూ సందడి చేసిన నీతి టేలర్.. 2020లో ఇండియన్ ఆర్మీ అధికారి పరిక్షిత్ బవాతో వివాహ బంధంలోకి అడుగుపెట్టింది.అయితే కొంతకాలంగా ఈ దంపతుల మధ్య విభేదాలు వచ్చాయని, ఇద్దరూ విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో పలు కథనాలు వైరల్ అయ్యాయి. తన వైవాహిక జీవితంపై వస్తున్న వార్తలకు తాజాగా నీతి టేలర్ స్పందించినట్లు తెలుస్తోంది.సోషల్ మీడియాలో ఏదైనా వార్త వైరల్ అయినంత మాత్రాన దాని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పేర్కొంది. నిజం కాని విషయాలు తమను పెద్దగా ప్రభావితం చేయవని స్పష్టం చేసింది. తమ బంధం గురించి తమకు పూర్తిగా తెలుసని, తమ జీవితానికి సంబంధించిన నిర్ణయాలను తామే ఇష్టపూర్వకంగా తీసుకున్నామని తెలిపింది. ప్రస్తుతం తామిద్దరం సంతోషంగా, క్షేమంగా వైవాహిక జీవితాన్ని కొనసాగిస్తున్నామని చెప్పింది.అయితే కొంతకాలంగా ఈ దంపతుల మధ్య విభేదాలు వచ్చాయని, ఇద్దరూ విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో పలు కథనాలు వైరల్ అయ్యాయి. తన వైవాహిక జీవితంపై వస్తున్న వార్తలకు తాజాగా నీతి టేలర్ స్పందించినట్లు తెలుస్తోంది.సోషల్ మీడియాలో ఏదైనా వార్త వైరల్ అయినంత మాత్రాన దాని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పేర్కొంది. నిజం కాని విషయాలు తమను పెద్దగా ప్రభావితం చేయవని స్పష్టం చేసింది. తమ బంధం గురించి తమకు పూర్తిగా తెలుసని, తమ జీవితానికి సంబంధించిన నిర్ణయాలను తామే ఇష్టపూర్వకంగా తీసుకున్నామని తెలిపింది. ప్రస్తుతం తామిద్దరం సంతోషంగా, క్షేమంగా వైవాహిక జీవితాన్ని కొనసాగిస్తున్నామని చెప్పింది.తమ దాంపత్య జీవితంపై ఇలాంటి పుకార్లు, విమర్శలు చేయకుండా ఉండాలని, తమ సంతోషకరమైన జీవితానికి ఎవరూ దిష్టి పెట్టకూడదని కోరుకున్నట్లు వెల్లడించింది. దీంతో తన భర్తతో విడాకులు తీసుకోబోతున్నారంటూ వస్తున్న ప్రచారానికి నీతి టేలర్ తనదైన శైలిలో స్పష్టత ఇచ్చినట్లైంది. నీతి టేలర్ గతంలో ఓటీటీ రియాలిటీ షో అలయన్స్ లో పాల్గొన్న సమయంలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలను వెల్లడించింది. మాజీ బాయ్‌ఫ్రెండ్ తనను సిగరెట్‌తో కాల్చి గాయపరిచాడని, హింసాత్మకంగా ప్రవర్తించడంతో పాటు మానసికంగా కూడా తనను ఎంతో ఇబ్బంది పెట్టాడని తెలిపింది.

ది ప్యారడైజ్ సినిమాకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్..



నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ది ప్యారడైజ్ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా విడుదలకు ముందే తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మూవీకి ప్రత్యేక ప్రీమియర్ షో నిర్వహించడంతో పాటు, టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. 'ది ప్యారడైజ్' సినిమాకు సెప్టెంబర్ 23న సాయంత్రం 6:30 గంటలకు ప్రత్యేక ప్రీమియర్ షో నిర్వహించేందుకు అనుమతి లభించింది. ఈ స్పెషల్ షోకు టికెట్ ధరను రూ.500గా నిర్ణయించారు. ఇందులో జీఎస్టీ కూడా కలిపి ఉంటుంది. సినిమా విడుదల రోజు నుంచి సెప్టెంబర్ 27 వరకు టికెట్ ధరలను పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతించింది. ఈ కాలంలో మల్టీప్లెక్స్‌లలో ఒక్కో టికెట్‌పై రూ.94, జీఎస్టీతో కలిపి పెంపునకు అనుమతి ఇచ్చారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్ ధరపై రూ.48, జీఎస్టీతో కలిపి పెంచుకోవచ్చు.అలాగే సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 3 వరకు కూడా టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ కాలంలో మల్టీప్లెక్స్‌లలో టికెట్‌పై రూ.45, జీఎస్టీతో కలిపి అదనంగా వసూలు చేసుకునేందుకు, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.23, జీఎస్టీతో కలిపి పెంచుకునేందుకు అనుమతి లభించింది. టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వడంతో పాటు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిబంధనను విధించింది.నిర్మాతలు తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు రూ.1 కోటి అందించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. దీంతో 'ది ప్యారడైజ్' విడుదల సందర్భంగా థియేటర్లలో టికెట్ ధరలు పెరగనున్నాయి. ప్రత్యేక ప్రీమియర్ షోకు కూడా అనుమతి రావడంతో సినిమా విడుదలపై ఆసక్తి మరింత పెరిగింది. దసరా లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత శ్రీకాంత్, నాని కాంబినేషన్ లో వస్తున్న సినిమా కావడంతో ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాతో నాని భారీ హిట్ కొట్టడం ఖాయం అంటున్నారు నాని అభిమానులు.

పల్లెటూరి ప్రేమకథతో మెప్పించడానికి రెడీ.



చిన్నసినిమాలు ప్రస్తుతం బాక్సాఫీస్ దగ్గర దుమ్మురేపుతున్నాయి, కంటెంట్ ను నమ్ముకొని విడుదలవుతున్న సినిమాలు మంచి విజయాలను సాధిస్తున్నాయి. ఇప్పటికే చాలా చిన్న సినిమాలు సూపర్ హిట్ గా నిలిచాయి. ఇప్పుడు ఓ ఆసక్తికర సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మహారత్న ప్రొడక్షన్స్, ఎన్‌కే పిక్చర్స్, వనిల్లా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లపై చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'ప్రేమనే ఊరిలో'. ఈ సినిమాకి మనోజ్ కుమార్ కథ, కథనం, దర్శకత్వం వహించారు. శ్రీరామ్, రమిక శివు, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు కీలక పాత్రల్లో నటించారు.ఇప్పటికే ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేయగా అందరిలోనూ ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసింది. అలాగే తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన పాటలు ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ పొందాయి. సెప్టెంబర్ 25న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్ లో విడుదలకు సిద్ధమైంది. కేజీఎఫ్, కాంతారా వంటి చిత్రాలకు డైలాగ్స్ అందించిన హనుమాన్ చౌదరి ఈ చిత్రానికి సంభాషణలు రాశారు. ప్రముఖ గేయ రచయిత రాంబాబు గోసాల పాటలను రచించారు.సునద్ గౌతమ్ సంగీతం అందిస్తుండగా, రాజ్‌కాంత్ ఎస్.కె సినిమాటోగ్రఫీ, హర్షిత్ ప్రభు ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కథ, ప్రేమ, భావోద్వేగాలు,



బిందాస్ మూవీ హీరోయిన్ ఇప్పుడు ఎలా ఉందో చూస్తే మతిపోవాల్సిందే.

మంచు మోహన్ బాబు నట వారసుడిగా తెలుగు చిత్ర పరిశ్రమలోకి మంచు మనోజ్ ఎంట్రీ ఇచ్చారు. శ్రీ సినిమాతో అడుగుపెట్టిన ఆయన, నటనకు మంచి మార్కులు అందుకున్నారు. ఆ తర్వాత వరుస సినిమాల్లో నటించి, అతి తక్కువ కాలంలోనే స్టార్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారు. ఈజీ డూయింగ్ యాక్టింగ్‌తో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను ఏర్పరచుకున్నారు. మనోజ్ యాక్షన్ సినిమాలతో పాటు కామెడీ చిత్రాలను కూడా చేశారు. వాటిలో కొన్ని హిట్ టాక్‌ను అందుకోగా, మరికొన్ని యావరేజ్‌గా నిలిచాయి. ఆ చిత్రాలలో ఒకటి 2010లో విడుదలైన బిందాస్.ఏకే ఎంటర్‌టైనర్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రానికి వీరు పోట్ల దర్శకత్వం వహించారు. వర్షం, నువ్వొస్తానంటే నేనొద్దంటానా వంటి చిత్రాలకు స్టోరీ అందించిన వీరు పోట్లకు దర్శకుడిగా ఇది తొలి సినిమా. కామెడీ యాక్షన్‌గా రూపొందిన ఈ మూవీ బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందుకుంది. ఈ సినిమాలో జబర్దస్త్ యాంకర్ రష్మీ గౌతమ్ కూడా నటించారు. అయితే, ఈ చిత్రంలో మంచు మనోజ్‌కు జోడీగా నటించి, గిరిజ పాత్రతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ముంబై భామ షీనా షాహాబాది.ఏకే ఎంటర్‌టైనర్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రానికి వీరు పోట్ల దర్శకత్వం వహించారు. వర్షం, నువ్వొస్తానంటే నేనొద్దంటానా వంటి చిత్రాలకు స్టోరీ అందించిన వీరు పోట్లకు దర్శకుడిగా ఇది తొలి సినిమా. కామెడీ యాక్షన్‌గా రూపొందిన ఈ మూవీ బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందుకుంది. ఈ సినిమాలో జబర్దస్త్ యాంకర్ రష్మీ గౌతమ్ కూడా నటించారు. అయితే, ఈ చిత్రంలో మంచు మనోజ్‌కు జోడీగా నటించి, గిరిజ పాత్రతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ముంబై భామ షీనా షాహాబాది.షీనా షాహాబాది నేపథ్యం గురించి చూస్తే, ఆమె తల్లి బాలీవుడ్ ప్రముఖ నటి సాధనా సింగ్. తల్లి బాటలోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది షీనా. తేరే సంగ్ అనే హిందీ చిత్రంలో నటిగా తన కెరీర్‌ను ప్రారంభించింది. ఆ తర్వాత తెలుగులోకి అడుగుపెట్టిన ఈ బాలీవుడ్ భామకు బిందాస్ తొలి తెలుగు సినిమా. ఆ చిత్రం తర్వాత తొలిసారిగా చిత్రంలో నటించింది. తారకరత్న హీరోగా నటించిన నందీశ్వరుడు మూవీలో కూడా కనిపించింది. ఇవే కాకుండా యాక్షన్ త్రీడీ, నువ్వే నా బంగారం, రాజశేఖర్ గెడ్డం గ్యాంగ్ వంటి చిత్రాల్లో నటించింది. 2015 తర్వాత షీనా టాలీవుడ్ ఇండస్ట్రీకి దూరమైంది. షీనా షాహాబాది నేపథ్యం గురించి చూస్తే, ఆమె తల్లి బాలీవుడ్ ప్రముఖ నటి సాధనా సింగ్. తల్లి బాటలోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది షీనా. తేరే సంగ్ అనే హిందీ చిత్రంలో నటిగా తన కెరీర్‌ను ప్రారంభించింది. ఆ తర్వాత తెలుగులోకి అడుగుపెట్టిన ఈ బాలీవుడ్ భామకు బిందాస్ తొలి తెలుగు సినిమా. ఆ చిత్రం తర్వాత తొలిసారిగా చిత్రంలో నటించింది. తారకరత్న హీరోగా నటించిన నందీశ్వరుడు మూవీలో కూడా కనిపించింది. ఇవే కాకుండా యాక్షన్ త్రీడీ, నువ్వే నా బంగారం, రాజశేఖర్ గెడ్డం గ్యాంగ్ వంటి చిత్రాల్లో నటించింది. 2015 తర్వాత షీనా టాలీవుడ్ ఇండస్ట్రీకి దూరమైంది.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.